


# విజయభాను




విజయవాడ, శనివారం 07-10-2017 VIJAYABHANU DAILY VIJAYAWADA EDITION సంపుటి : 10 సంచిక : 124 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# దీపావళి కానుకగా జీఎస్టీ తగ్గింపు




- 22వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం ప్రారంభం
- వస్త్ర పరిశ్రమకూ ఊరట!

న్యూఢిల్లీ : వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) కౌన్సిల్ 22వ సమావేశం శుక్రవారం జరిగింది. చిన్న వ్యాపారులకు ట్యాక్స్ ఫైలింగ్ విధానాన్ని సులభతరం చేయాలని కౌన్సిల్ ఏకాభిప్రాయానికి వచ్చింది. కంపోజిషన్ స్కీమ్‌ను రూ.75 లక్షల నుంచి రూ.1 కోటికి పెంచాలని నిర్ణయించింది. ఈ స్కీమ్‌లో భాగంగా వ్యాపారులు నిర్ణీత రేటు ప్రకారం పన్ను చెల్లించవలసి ఉంటుంది. 1-5 శాతం పన్ను విధించే అవకాశం ఉంది. దీని ప్రకారం వ్యాపారులు చెల్లించాలి. రిటర్నుల దాఖలును మూడు నెలలకు పెంచాలనే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రతి నెలా రిటర్నులను ఫైల్ చేయవలసిన అవసరం ఉంది.

కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ అధ్యక్షతన జీఎస్‌టీ కౌన్సిల్ 22వ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, జీఎస్‌టీ సెక్రటేరియట్ అధికారులు పాల్గొన్నారు.

# ఐసీఏఎన్‌కు 2017 నోబెల్ శాంతి బహుమతి

న్యూఢిల్లీ : ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి 2017కు అంతర్జాతీయ అణు నిరాయుధీకరణ సంస్థ (ఐసీఏఎన్) ఎంపికయ్యింది. ప్రపంచ వ్యాప్తంగా అణ్వాయుధాల నిర్మూలనకు ఈ సంస్థ చేస్తున్న కృషిని నోబెల్ కమిటీ ప్రశంసిస్తూ పురస్కారాన్ని ప్రకటించింది. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ వేదికగా 2007లో ప్రారంభమైన ఈ సంస్థలో ప్రస్తుతం 101 దేశాలకు సభ్యత్వం ఉంది. అణు ఆయుధాలను నిషేధించడానికి చట్టబద్ధంగా ఏర్పడిన తొలి అంతర్జాతీయ సంస్థ ఐసీఏఎన్ అంటే ఇంటర్నేషనల్ క్యాంపెయిన్ టు ఎబాలిష్ న్యూక్లియర్ వెపన్స్.




అణ్వాయుధాలు వాడకం వల్లే మానవ జాతికి కలిగే నష్టాన్ని వివరిస్తూ ఐసీఏఎన్ సంస్థ ప్రచారం నిర్వహిస్తున్నది. మానవ హనన ఆయుధాలను నిషేధించాలని కోరుతూ తరువాయి 2లో

# చిన్నమ్మకు పెరోల్..



- రాజకీయాల్లో పాల్గొనరాదు
- మీడియాకు ప్రకటనలివ్వొద్దు
- షరతులు వర్తిస్తాయి
- కేవలం 5 రోజులే మంజూరు

బెంగళూరు: ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో బెంగుళూరు జైలులో శిక్ష అనుభవిస్తున్న చిన్నమ్మ శశికళకు పెరోల్ మంజూరైంది. అనారోగ్యంతో ఉన్న తన భర్తను చూసేందుకు తరువాయి 2లో

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి


## భారీ వర్షాల హెచ్చరికలతో వీసీలో కలెక్టర్ ఆదేశం



విజయవాడ : జిల్లాలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన క్రమంలో, అప్రమత్తంగా ఉండాలని అధికారులను కలెక్టరు బి.లక్ష్మీకాంతం ఆదేశించారు. నగరంలోని తమ విడిది కార్యాలయం నుంచి మండల, డివిజను అధికారులతో సాయంత్రం దూర దృశ్య, శ్రవణ సదస్సు (వీసీ) నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రైల్వే ట్రాక్‌లను అనుకుని ఉన్న చెరువులను తనిఖీలు చేస్తూ, వాటి కట్టలను పటిష్ఠం చేయాలన్నారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాల వారిని అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. కృష్ణా నదిలో ప్రకాశం బ్యారేజికి ఎగువ నుంచి వచ్చే నీటిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, అవసరమైన మేరకు సాగునీటిని కాల్వలకు విడుదల చేయాలన్నారు. పంటలు మునకకు గురవకుండా వ్యవసాయాధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వె%ద్యశాఖ అధికారులు శిబిరాలను ఏర్పాటు చేయాలని, పౌరసరఫరాల శాఖ వారు నిత్యావసరాలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మీకోసం పెండింగు అర్జీలు, పల్లె నిద్ర, గృహ నిర్మాణాలు, పంట కుంటలు, రక్త హీనత నివారణ, ఉచిత ఇసుక, ఈపోస్ విధానంలో ఎరువుల విక్రయాలు తదితరాలపై కలెక్టరు సమీక్షించారు. వీసీలో జేసీ గంధం చంద్రుడు పాల్గొన్నారు.

# జపాన్‌లో భూకంపం

- రెక్టార్ స్కేలుపై 6.3గా నమోదు
- అస్తి, ప్రాణనష్టం జరగలేదు





టోక్యో: దక్షిణ జపాన్‌లో శుక్రవారం భూకంపం సంభవించింది. భూకంప లేఖినిపై దీని తీవ్రత 6.3గా నమోదైనట్లు అమెరికా జియోలాజికల్ సర్వే అధికారులు వెల్లడించారు.

హోన్షులోని 77.8 కి.మీ లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. ఇప్పటి వరకు ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లినట్లు సమాచారం లేదు. సునామీ హెచ్చరికలను అధికారులు జారీ చేయలేదు.

ఫుకుషిమా న్యూక్లియర్ ప్లాంట్‌కి సమీపంలో ఈ భూప్రకంపనలు సంభవించడం గమనార్హం. 2011లో ఇక్కడ సంభవించిన భూకంపం, సునామీ ధాటికి న్యూక్లియర్ ప్లాంట్ ధ్వంసమైన విషయం తెలిసిందే.

# ఆర్నెళ్లు మినహాయింపు ఇవ్వండి : జగన్



హైదరాబాద్ : నవంబర్ 2 నుంచి పాదయాత్ర చేపట్టనున్న నేపథ్యంలో అక్రమాస్తుల కేసులో విచారణ నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని వైకాపా అధ్యక్షుడు జగన్ సీబీఐ ప్రత్యేక న్యాయస్థానాన్ని కోరారు. ప్రతి శుక్రవారం సీబీఐ కోర్టులో విచారణ జరుగుతున్నందున దాన్నుంచి మినహాయింపు కోరుతూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పాదయాత్ర చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్ష నేతగా, రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా ప్రజా సమస్యలపై స్పందించాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. అక్రమాస్తుల కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాననీ, అయితే సీబీఐ కోర్టే నిర్ణయం తీసుకుంటుందని ఉన్నత న్యాయస్థానం పేర్కొందని ఆయన తెలిపారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరగనుంది.

# 13వేల ఖాతాలు.. రూ.4వేల కోట్ల జమ

కేంద్ర ప్రభుత్వ వెల్లడి • డొల్ల కంపెనీలపై కఠిన చర్యలు

దిల్లీ: పెద్ద నోట్ల రద్దు తర్వాత పెద్ద మొత్తంలో నగదు డిపాజిట్లు చేసిన వారికి సంబంధించిన సమాచారాన్ని 13 బ్యాంకులు అందజేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. దాదాపు 5800 అనుమానాస్పద కంపెనీల నుంచి అధిక మొత్తంలో డిపాజిట్లు చేయడాన్ని బ్యాంకు అధికారులు గుర్తించారు. 5800 డొల్ల కంపెనీలకు చెందిన 13,140 బ్యాంకు ఖాతాల్లో దాదాపు రూ.4574కోట్లు డిపాజిట్ అయ్యాయి. అయితే.. వెంటనే తరువాయి 2లో




# టేకిట్ ఈజీ



ఈ కఠిన నిర్ణయాలు ఇక తట్టుకోలేనేమోనని... నాకు చాల భయంగా ఉంది డియర్ !!

# మరణశిక్ష ప్రశాంతంగా ఉండేలా ఆలోచించండి

## కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు



దిల్లీ: క్రూరమైన నేరాలకు పాల్పడేవారికి విధించే అతిపెద్ద శిక్ష మరణశిక్ష. మనదేశంలో ఈ శిక్షను ఉరి వేయడం ద్వారా అమలుచేస్తారు. అయితే మరణశిక్షగా ఉరి వేసే చట్ట నియమాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ఇటీవల వ్యాజ్యం దాఖలైంది. దీనిపై నేడు విచారణ చేపట్టిన న్యాయస్థానం కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లోగా స్పందన తెలియజేయాలని సూచించింది.

మరణశిక్షల విధానాన్ని తరువాయి 2లో

# జాతీయ ఐజీబీసీ బంగారు పురస్కారం అందుకున్న కలెక్టరు

## పుట్టంరాజు కండ్రిగ అభివృద్ధికి పురస్కారం



నెల్లూరు : భారతదేశంలోనే అత్యంత ప్రతిషా'త్మకమైన 'జాతీయ హరిత అభివ ృద్ధి మండలి'(ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్) బంగారు పతకాన్ని జిల్లా కలెక్టరు రేవు ముత్యాలరాజు రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు. అరుదైన ఈ అవార్డును పార్లమెంటు సభ్యులు, ప్రముఖ క్రికెటర్ సచిన్ తెందూల్కర్ దత్తత గ్రామం పుట్టంరాజు కండ్రిగలో చేపట్టిన అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకుగాను ఐజీబీసీ అవార్డుకు భారత ప్రభుత్వం ఎంపిక చేసింది. 2014లో పుట్టంరాజు కండ్రిగను సచిన్ దత్తత తీసుకున్నారు. 2016లో సచిన్ పుట్టంరాజు కండ్రిగను సందర్శించి వివిధ అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలు ప్రారంభించారు. ఆ గ్రామంలో విద్య, వైద్యం, ఆటస్థలం, మంచినీటి సదుపాయం, బీసీలకు గొర్రెల పంపిణీ, రోడ్లు, కమ్యూనిటీ భవనం ఇతర పథకాలు అందించారు. అలాగే నైపుణ్యాభివృద్ధి శిబిరాలు, జాబ్‌మేళాలు నిర్వహించి అనేక మంది యువకులకు ఉద్యోగ అవ కాశాలు కూడా కల్పిం చారు. పచ్చదనం, పారిశుద్ధ్యం అమలు చేయడంలో పుట్టం రాజు కండ్రిగకు ఈ పురస్కారం దక్కింది.

ఈ అవార్డును కలెక్టరు పుట్టంరాజు కండ్రిగ సర్పంచితో కలిసి ఐజీబీసీ ప్రతినిధుల నుంచి అందుకున్నారు. ఈ అవార్డు అందుకోవడం ఎంతో ఆనం దంగా ఉందని ఈసందర్భంగా కలెక్టరు తెలిపారు. అలాగే జిల్లా కలెక్టరు నాలుగు రోజుల వ్యవధిలో రెండు జాతీయ అవార్డులు అందుకోవడంతో నెల్లూరు జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది.

## నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

ఒంగోలు : నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్(ఎన్ఏసీ)- మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎన్ఏసీ అసిస్టెంట్ డైరక్టర్ ఎ.నాగశ్రీను విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఎలక్ట్రీషియన్ విభాగంలో మూడు నెలల శిక్షణ ఉంటుంది. ఒంగోలులో నిర్వహించనున్న ఈ శిక్షణలో పాల్గొనేందుకు ఎనిమిదో తరగతి, ఆపైన చదువకున్న 18 నుంచి 35 ఏళ్ల లోపువారు అర్హులన్నారు. శిక్షణలో అభ్యర్థులకు ఉచిత భోజనం, ఏకరూప దుస్తులు, ఇతర రక్షణ పరికరాలు అందజేస్తామని చెప్పారు. శిక్షణానంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధ్రువీకరణ పత్రాలు అందిస్తారన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు వివరాలకు చరవాణి సంఖ్యలు 77298 98116, 97007 70030ను సంప్రదించాలన్నారు.

## వాల్మీకి, బోయల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నెల్లూరు : వాల్మీకి, బోయల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వాల్మీకి జయంతి ఉత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి అందరికి ఆరాధ్యమైన వారన్నారు. రామాయణం మహా కావ్యన్ని భారతీయులకు అందించారని, ఇందులో కుటుంబ సంబంధాల గురించి వివిరిస్తూ మానవాళి సన్మార్గంలో నడిచేలా, నైతిక విలువలు ఉన్నాయన్నారు. వాల్మీకి వంశానికి చెందిన బోయలు ఉన్నారని, సమాజంలో వీరిని మిగిలిన వారితో అభివ ృద్ధి చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వం బీసీలకు అందించే సంక్షేమ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల వారికి పథకాలపై అవగాహన కల్పించాలన్నారు.

## మొదటి పేజీ తరువాయి

### చిన్నమ్మకు పెరోల్..

శశికళకు 5 రోజుల పెరోల్ ఇచ్చారు. దీంతో దాదాపు ఎనిమిది నెలల తర్వాత ఆమె జైలు నుంచి బయటకు రానున్నారు. శశికళను తీసుకొచ్చేందుకు ఇప్పటికే ఆమె మేనల్లుడు దినకరన్, మద్దతుదారులు పరప్పన అగ్రహార జైలుకు చేరుకున్నారు.

శశికళ భర్త నటరాజన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇటీవలే చెన్నైలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో ఆయనకు కిడ్నీ, లివర్ మార్పిడి శస్త్రచికిత్స చేశారు. తన భర్తను చూసేందుకు పెరోల్ మంజూరు చేయాలంటూ శశికళ దరఖాస్తు చేసుకున్నారు. అయితే దరఖాస్తు పత్రాలు సంపూర్ణంగా లేవంటూ గత మంగళవారం ఆమె పిటిషన్‌ను జైళ్ల శాఖ కొట్టివేసింది. దీంతో సరైన పత్రాలతో మరోసారి పెరోల్‌కు దరఖాస్తు చేసుకున్నారు.

ఈ పిటిషన్‌ను పరిశీలించిన అనంతరం ఆమెకు షరతులతో కూడిన పెరోల్ మంజూరైంది. శశికళ చెన్నైలో ఎవరినీ కలవకూడదని, తన బంధువుల ఇంటిలో మాత్రమే ఉండాలని నిబంధనలు విధించారు. ఈ సమయంలో ఎలాంటి రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనరాదని, మీడియాకు ప్రకటనలు చేయొద్దని పేర్కొన్నారు.

### ఐసీఏఎన్‌కు 2017 నోబెల్ శాంతి బహుమతి

సభ్య దేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అంతర్జాతీయ చట్టాల ప్రకారం.. అణ్వాయుధాలను నియంత్రించాలనే ఉద్దేశంతో ఈ సంస్థ ఓ ఉద్యమాన్ని ప్రారంభించింది. అణ్వాయుధ దేశాలన్నీ నిరాయుధీకరణకు సహకరించాలని నోబెల్ కమిటీ ఈ సందర్భంగా అభిప్రాయపడింది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 15వేల అణ్వాయుధాలు ఉన్నాయని, వాటిని నిర్మూలించే దిశగా ప్రపంచ దేశాలు పనిచేయాలని నోబెల్ కమిటీ చైర్మన్ బెరిట్ రైస్ అండర్సన్ కోరారు. నోబెల్ శాంతి బహుమతిని నార్వే పార్లమెంటు అందజేస్తుంది.

### 13వేల ఖాతాలు.. రూ.4వేల కోట్ల జమ

అందులో నుంచి రూ.4,552కోట్లను విత్‌డ్రా చేసినట్లు కేంద్రం వెల్లడించింది.

ఇప్పటికే కంపెనీ ఆఫ్ రిజిస్ట్రర్ (ఆర్‌వోసీ) దాదాపు 2,09,032 డొల్ల కంపెనీల బ్యాంకు ఖాతాలను నిలిపివేసింది. ఒక కంపెనీకి అత్యధికంగా 2,134 బ్యాంకు ఖాతాలు ఉండగా.. మరికొన్నింటికి 900, 300 ఖాతాలు ఉన్నాయి. ఎక్కువ కంపెనీలకు 100కు పైగా బ్యాంకు ఖాతాలు ఉన్నాయని కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ వెల్లడించింది. కొన్ని కంపెనీల బ్యాంకు ఖాతాల్లో అప్పులు కూడా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఖాతాల నుంచి కోట్లలో నగదు జమ కావడం, విత్‌డ్రా చేయడం జరిగినట్లు గుర్తించారు.

డొల్ల కంపెనీలను గుర్తించి వాటిపై కఠినమైన చర్యలు తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలను వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలోనే నోట్ల రద్దు తర్వాత ఏయే బ్యాంకుల్లో ఎక్కువ మొత్తంలో నగదు జమ అయ్యిందనే వాటికి సంబంధించిన వివరాలను కార్పొరేట్ వ్యవహారాల శాఖ వెలికి తీస్తోంది.

### మరణశిక్ష ప్రశాంతంగా ఉండేలా ఆలోచించండి

మార్చాలని కోరుతూ న్యాయవాది రిషి మల్హోత్రా సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని(పిల్) దాఖలు చేశారు. ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి వ్యక్తికి జీవించే హక్కు ఉంటుందని.. అది జైల్లో ఉన్న ఖైదీకీ వర్తిస్తుందని పిటిషనర్ పేర్కొన్నారు. ఖైదీ మరణం గౌరవప్రదంగా, బాధ తక్కువగా ఉండేలా చూడాలని కోరారు. దీనిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ ఏఎం ఖాన్విలక్కర్, జస్టిస్ డీవై% చంద్రచూడ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.

మరణం మరింత ప్రశాంతంగా ఉండేలా శిక్షలు ఆలోచించాలని ఈ సందర్భంగా కేంద్రానికి సుప్రీంకోర్టు సూచనలు చేసింది. ఏ వ్యక్తి బాధపడుతూ చనిపోవాలని అనుకోడు. ప్రశాంతగా మరణించాలని కోరుకుంటాడు అని ధర్మాసనం పేర్కొంది.

## నేడు ప్రగతి మహిళా సంఘం సర్వసభ్య సమావేశం

కర్నూలు : ప్రగతి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం సర్వసభ్య సమావేశం 7వ తేదీన నిర్వహిస్తామని ఆ సంఘం సీఈఓ షకీల పేర్కొన్నారు. నగరంలోని న్యూవిఠల్ నగర్‌లోని నారాయణ కళాశాలలో సమావేశం ఉంటుందన్నారు. గతనెల బాబులాల్ అనే వ్యక్తి ప్రగతి భవన్‌ను దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని, నిలువరించడానికి వెళ్లిన తమపై దాడికి పాల్పడ్డారని, ఈ విషయంపై మూడో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. పోలీసులు విచారించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు రమిజాబీ, సభ్యులు పాల్గొన్నారు.

## దేశాన్ని అభివృద్ధి దిశలో నడిపిస్తున్న మోదీ ప్రభుత్వం

స్టోన్‌హౌస్ పేట : దేశాన్ని ప్రధాని మోదీ ప్రభుత్వం అభివృద్ధి దిశలో నడిపిస్తుందని బీజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు ఎస్. విషు?వర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బిజెవైఎం జిల్లా కార్యవర్గ సమావేశంలో నగరంలోని జిల్లా భాజపా కార్యాలయంలో ఆ మోర్చ జిల్లా అధ్యక్షులు మొగరాల సురేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడిచిన మూడేళ్లలో అవినీతి రహిత పాలనను అందించారన్నారు.

## నది పరిరక్షణకు

# యువత ముందుకురావాలి

తిరునెల్వేలి : తామరభరణి నదిని పరిరక్షించేందుకు యువకులు ముందుకురావాలని అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ వెంకటేశ్ కోరారు. తూత్తుకుడి జిల్లాలో పర్యావరణ, ప్రకృతిని పరిరక్షించే వారికి ఏటా 'ప్రకృతి రక్షణ అవార్డు'ను ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది కోవిల్‌పట్టుకు చెందిన విశ్రాంత ఉపాధ్యా యిని జగజ్యోతికి జిల్లా విజ్ఞానకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెంకటేశ్ ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కన్యాకుమారి నుంచి కుళలి వరకు 5 జిల్లాల్లో అటవీ శాఖ సిబ్బంది, మహిళల స్వయం సహాయ బ ృంద సభ్యుల సహకారంతో పర్యావరణాన్ని పరిరక్షిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో తామరభరణి నది జీవనదిగానే ఉండాలంటే యువకులు, విద్యార్థులు పర్యావరణాన్ని పరిరక్షించే కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్తు సర్వీసులకు అదనపు చెల్లింపులు చేయొద్దు: ఎస్ఈ

నెల్లూరు : జిల్లాలో రైతులు, గృహ వినియోగదారులు విద్యుత్తు సర్వీసులు తీసుకునే సమయంలో అదనపు నగదు సబ్‌స్టేషన్‌లలో డిమాండ్ చేస్తే నేరుగా తనకు ఫిర్యాదు చేయాలని ఆశాఖ ఎస్ఈ విజయకుమార్‌రెడ్డి సూచించారు.నెల్లూరు విద్యుత్తు భవన్‌లో ఎస్ఈ ఛాంబర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 246 సబ్‌స్టేషన్‌లలో ప్రతి పనికి ఎక్కడ అదనపు నగదు చెల్లించాల్సిన అవసరంలేదని కేవలం ప్రభుత్వ రుసుం మాత్రమే మీసేవలో చెల్లించాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో వ్యవసాయానికి 7గంటలు సరఫరా అందిస్తున్నామని కొత్త సర్వీసుల కోసం 7727 మంది రైతులు రుసుం చెల్లింపులు చేసి ఉన్నారని తెలిపారు. వీరికి విద్యుత్తు సరఫరా పూర్తి అయిన తరువాత కొత్త సర్వీసులకు దరఖాస్తులు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా అదనపు నగదు డిమాండ్ చేస్తే వారి వివరాలు నేరుగా ఎస్ఈ 9440811749 నంబరుకు తెలపాలని సూచించారు. ఎనర్జీ ఎఫిషియన్సీ పంపు సెట్లు జిల్లాకు 9589 ప్రభుత్వం ఆమోదం ఉందని కానీ కేవలం 989 మంది రైతులు మాత్రమే అంగీకార పత్రాలు అందించారని ఎస్ఈ తెలిపారు. విద్యుత్తు ఆదా చేసే వ్యవసాయ పంపుసెట్లు రైతులకు ఉచితంగా ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నామని ప్రతి రైతు వారి వద్ద ఉన్న పంపు సెట్లను ఇచ్చి కొత్తవాటిని తీసుకోవాలని ఎస్ఈ పేర్కొన్నారు. విద్యుత్తు అంతరాయాలు పూర్తి స్థాయిలో నివారణకు స్కాడా ఏర్పాటు చేస్తున్నామని నెల్లూరులో అన్ని సబ్‌స్టేషన్‌లకు అనుసంధానం చేస్తామని చెప్పారు.

50యూనిట్లు లోపు వినియోగదారు లకు ఉచిత విద్యుత్తు అందిస్తు న్నామని వీరికి నెలకు రూ.2.25కోట్లు ఖర్చు చేస్తు న్నట్లు ఎస్ఈ ప్రకటించారు. రూ.3 ప్రత్యేక సబ్సీడీతో ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందని చౌర్యానికి పాల్పడకుండా అందరూ దీన్ని వినియోగించుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## అరుణా నదిపై

# రూ.28 కోట్లతో వంతెన

వూత్తుకోట :వూత్తుకోట అరుణా నదిపై రూ. 28 కోట్లతో వంతెన నిర్మించనున్నారు. దీని కోసం మట్టి సాంద్రత పరీక్షలు ప్రారంభమయ్యాయి. చిత్తూరు జిల్లా పిచ్చాటూరులోని అరణియార్ డ్యాం నుంచి అరుణా నదికి విడుదల చేసే నీరు నాగలాపురం, వూత్తుకోట, పెరియపాళ్యం, ఆరణి, పొన్నేరి మీదుగా పళవేర్కాడు వద్ద బంగాళాఖాతంలో కలుస్తోంది. పిచ్చాటూరు డ్యాం నుంచి నీటిని వదిలినప్పుడు వూత్తుకోటలో అరుణానది ఉద్ధృతంగా ప్రవహిస్తుండడంతో వూత్తుకోట - తిరువళ్ళూరు మధ్య రాకపోకలు ఆగిపోతున్నాయి. 2015 డిసెంబరులో కురిసన భారీ వర్షాల కారణంగా ఈ మార్గంలో సుమారు 60 రోజులు రాకపోకలు నిలిపేశారు. దీంతో అరుణా నదిపై వంతెన నిర్మించాలని వూత్తుకోట వాసులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కోరికను మన్నించిన ప్రభుత్వం వంతెన నిర్మాణానికి రూ.28 కోట్లు కేటాయించింది. వంతెన నిర్మాణంలో భాగంగా మట్టి సాంధ్రత పరీక్షలు ప్రారంభమయ్యాయి.

## నీటిని పరిశోధించాలని ట్రైబ్యునల్ ఉత్తర్వులు

విల్లివాక్కం : బకింగ్ హామ్ కాలువలో మురుగు నీటిని వదిలే వ్యవహారమై అందులోని నీటిని పరిశోధించాలని చెన్నై నగరపాలక సంస్థ, జలమండలి, ప్రజా పనుల శాఖలకు హరిత ట్రైబ్యునల్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కాలువను పునరుద్ధరించాలని, ఆక్రమణలు తొలగించాలని కోరుతూ తిరువాన్మియూరుకు చెందిన జవహర్‌లాల్ షణ్ముగం ట్రైబ్యునల్ దక్షిణ జోన్‌లో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ సమయంలో జలమండలి నివేదిక దాఖలు చేసింది. అందులో పాత మహాబలిపురం మార్గం మీదుగా వెళ్తున్న కాలువ అంచులో పెరుంగుడిలోని నీటి శుద్ధీకరణ కేంద్రానికి మురుగు నీటిని తరలిస్తున్నట్టు తెలిపింది. ఈ పైపు నుంచి కారుతున్న మురుగు నీరు కాలువలో కలుస్తోందని చెబుతున్నారని పేర్కొంది. పిటిషనర్ మాట్లాడుతూ... కాలువలోకి కావాలనే మురుగు నీటిని వదులుతున్నట్టు విన్నవించారు. అందుకుగాను ఆధారాలు సమర్పించారు. అనంతరం న్యాయమూర్తి జారీ చేసిన ఉత్తర్వులలో.... షోళింగనల్లూరు వరకు 10 కిలోమీటర్ల దూరం మేర చెన్నై నగరపాలక సంస్థ, జల మండలి, ప్రజా పనుల శాఖ అధికారులు సంయుక్తంగా నీటిని పరిశోధించాలని పేర్కొన్నారు. మూడు వారాలలోపు చెన్నై నదుల ప్రక్షాళన ట్రస్టుకు నివేదిక అందజేయాలని తెలిపారు. తదుపరి విచారణను డిసెంబరు 11వ తేదీకి వాయిదా వేశారు.

## దివ్యాంగులకు రుసుములు రద్దు

భువనేశ్వర్ : ఉన్నత విద్యాబోధనలు పొందేందుకు ఇష్టపడుతున్న దివ్యాంగులైన విద్యార్థిని, విద్యార్థులకు ట్యూషన్ రుసుము, పరీక్షల రుసుములు, ధ్రువపత్రాల కోసం వసూలు చేస్తున్న రుసుములు రద్దు చేస్తున్నట్లు ఉన్నత విద్యాశాఖ మంత్రి అనంతదాస్ తెలిపారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ బ్రెయిలీ వినియోగిస్తున్న అంధులు, మూగ, బదిరులైన విద్యార్థులకు మాత్రమే ఈ సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో రుసుములు చెల్లించిన దివ్యాంగ విద్యార్థులకు ఆయా మొత్తాలు తిరిగి చెల్లిస్తామని పేర్కొన్నారు.

## ఇక రేషన్ సరకులకు ఫోన్ నెంబరు వినియోగం

విల్లివాక్కం : రేషన్ దుకాణాలలో కార్డుదారుల మొబైల్ ఫోన్ నెంబరు ద్వారా సరకులు అందజేయాలని ఆహార శాఖ తీర్మానించింది. రాష్ట్రంలోని రేషన్ దుకాణాలలో బియ్యం, గోధుమలను ఉచితంగా ఇస్తున్నారు. చక్కెర, పప్పులు, పామోలిన్ ఆయిల్‌లను చౌక ధరకు అందజేస్తున్నారు. ప్రస్తుతం కార్డుల ద్వారా కాకుండా మొబైల్ ఫోన్ నెంబరు ద్వారా అందజేయడానికి ఆహార శాఖ చర్యలు తీసుకుంటోంది. కార్డులలో వస్తువుల వివరాలు రాత పూర్వకంగా నమోదు చేస్తున్నట్టు అధికారులు గుర్తు చేశారు. ఇప్పుడు 'పాయింట్ ఆఫ్ సేల్' పరికరాన్ని అంద జేయ డంతో దాని ద్వారా 'స్మార్ట్' కార్డును నమోదు చేసి సరకులు అందజేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్డులో కార్డుదారుల మొబైల్ ఫోను నెంబరు ఉంటుందని చెప్పారు. మొబైల్ ఫోనుకు వచ్చే 'వన్ టైం పాస్ వర్డ్'ను దుకాణ సిబ్బందికి చూపితే సరకులు ఇస్తారని చెప్పారు. అందరికి స్మార్ట్ కార్డులు అందజేసిన తర్వాత ప్రకటిస్తామని పేర్కొన్నారు.

# కొనసాగుతున్న అంగన్‌వాడీల ఆందోళన



గుణుపురం : సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు గత 23 రోజులుగా ఆందోళన చేప ట్టారు. గుణుపురం సమితిలో అంగన్‌వాడీ కార్యకర్తలు గత 20 రోజులుగా సమితి కార్యాలయ ప్రాంగణం ఐసీడీఈఎస్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్నారు. ఇన్ని రోజులూ కేంద్రాలకు తాళాలు పడ్డాయి. పౌష్టికాహారం అందాల్సిన బాలలు, గర్భిణులు తదితరులు సేవలు అందక అవస్థలు పడుతున్నారు.

మహిళలకు గౌరీ పౌర్ణిమ ఎంతో ముఖ్యమైన రోజు మహిళలు వ్రతాలు నోములు ఆచరిస్తారు. ఆందోళనలో భాగంగా మహిళలు పాల్గొంటున్నారు.

# చంద్రగిరి కోట పరిసరాలను అభివృద్ధి చేయాలి

తిరుపతి : పర్యాటకులను ఆకర్షించేలా చంద్రగిరి కోటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న అధికారులను ఆదేశించారు.

స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో, అనంతరం శాసన సభ్యులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో కలిసి రేణిగుంట విమానాశ్రయం లాంజ్‌లో టూరిజం, పురావస్తు శాఖ అధికారులతో చంద్రగిరి కోట అభివృద్ధిపై చర్చించారు. జిల్లాలో పురావస్తు శాఖ పరిధిలో చంద్రగిరి కోటపైకి వెళ్లే మెట్ల పునరుద్ధరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

తద్వారా కొండమీద ఉన్న కాళీమాతా ఆలయంలో పూజలు ప్రారంభించేందుకు అవకాశం ఉంటుందన్నారు.

ఈ ఆలయం అంటే స్థానికులకు ఎంతో భక్తిభావం ఉందన్నారు. తిరుపతి హైవే నుంచి చంద్రగిరి కోటకు రహదారుల అనుసంధానం ఎలాచేస్తే బాగుం టుందనే విషయమై ప్రణాళికలు రూపొందించాలన్నారు.

స్థానికులు, రాజ కీయ ప్రముఖులు, టూరిజం శాఖ, పురావస్తు శాఖలు సమన్వయంతో కోట అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమీక్షలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఏపీటీడీసీ డీవీఎం సురేష్ కుమార్‌రెడ్డి, జిల్లా టూరిజం అధికారి చంద్రమౌళి రెడ్డి, చంద్రగిరి కోట కన్జర్వేషన్ అసిస్టెంట్ శ్రీనివాస్, చంద్రగిరి నాయకులు గౌస్‌భాష, గంగిపల్లి భాస్కర్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంటాం



బెంగళూరు : అహింద వర్గాలతో పాటు ఇతర బడుగు వర్గాల సంరక్షణ, సామాజిక న్యాయానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, ఇందులో వెనకడుగు వేసే ప్రశ్నే లేదని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తెలిపారు. వాల్మీకి జయంతి సందర్భంగా ఇక్కడ విధానసౌధ పడమటి ద్వారం సమీపంలోని ఉద్యానవనంలో ఏర్పాటు చేసిన ఎత్తైన వాల్మీకి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని రాజకీయ పార్టీలు నిత్యం సామాజిక న్యాయం గురించి గొప్పలు చెబుతున్నా ఆచరణలో అందుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మహర్షి వాల్మీకి ప్రపంచంలో ఖ్యాతి పొందిన రామాయణ గ్రంథాన్ని రాశారని, అది నేటికీ ప్రస్తుతమన్నారు. సమాజంలో సంపద అన్నివర్గాలకు చెందాలని ధ్యేయమని, ఆ ద ృష్టితోనే అనేక పథకాల్ని చేపట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు. అన్నివర్గాలకు సామాజిక న్యాయం కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఆంజనేయ మాట్లాడారు.

# గజలక్ష్మీ పూజలు ప్రారంభం



భువనేశ్వర్ : రాష్ట్రంలో గజలక్ష్మి పూజలు ప్రారంభమయ్యాయి. భువనేశ్వర్‌తో పాటు ఢెంకనాల్, అనుగుల్, కేంద్రపడ, చౌద్వార్, ఇతర ప్రాంతాల్లో ఈ పూజలు ఘనంగా నిర్వహిస్తారు. రాజధానిలో వివిధ ప్రాంతాల్లో మండపాలు, విద్యుత్తు అలంకరణలు ఏర్పాటు చేసి గజలక్ష్మి ప్రతిమలకు పూజించారు. రాజధానిలో అయిదు రోజులపాటు ఈ పూజలు నిర్వహిస్తారు. ఢెంకనాల్‌లో 10 రోజులపాటు ఉత్సవాలు కొనసాగుతాయి. రాజధానిలో 9 మండపాల్లో గజలక్ష్మి ప్రతిమలకు పూజలు చేయగా ఢెంకనాల్‌లో 40 మండపాల్లో పూజలు చేస్తున్నారు. మండపాల వద్ద ప్రతీరోజూ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటవుతాయి.

# విజయవాడ ప్రాంతీయ వార్తలు

## తరాలు మారినా రామాయణం ఆదర్శప్రాయం : కలెక్టర్ వినయ్‌చంద్

ఒంగోలు : తరాలు మారినా రామాయణ మహాకావ్యం మనందరికీ ఆదర్శప్రాయమని కలెక్టర్ వినయ్‌చంద్ అన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ భవన్‌లో ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి సభ జరిగింది. ఆయన మాట్లాడుతూ, మహనీయుల సేవలను స్మరించుకోవాలనే ఉద్దేశంతో వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర పండుగగా జరపాలని నిర?యించిందన్నారు. రామాయణంలో తండ్రీకొడుకులు, భార్యాభర్తలు, అన్నదమ్ములు, రాజ్యపాలన ఎలా ఉండాలి అనే విషయాలను కావ్యరూపంలో వాల్మీకి మహర్షి సవివరంగా తెలిపారన్నారు. సమాజంలో అన్ని కులాలు అభివ ృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం క ృషి చేస్తోందన్నారు. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ, 24 వేల శ్లోకాలతో రామాయణం అనే మహాకావ్యాన్ని సంస్కృతంలో రచించిన గొప్ప మహనీయుడు వాల్మీకి మహర్షి అని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ కార్పోరేషన్ ఈడీ నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి లక్ష్మీదుర్గ, లక్ష్మీసుధ, శ్రీనివాసరావు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ కాలువల పనులకు 15 లోగా అంచనాలు



ఒంగోలు : జిల్లాలో ఎంపికైన పంచాయతీల్లో ఈ నెల 15వ తేదీలోపు భూగర్భ డ్రైనేజీ పనులకు అంచనాలు తయారు చేయాలని పంచాయతీ రాజ్ ఎస్ఈ చంద్రశేఖరయ్య సూచించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రగతిపై స్థానిక పాత జడ్పీ కార్యాలయం సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ ఏఈ, డీఈల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తొలివిడతగా 12 నియోజకవర్గాల నుంచి 12 గ్రామాల్లో భూగర్భ మురుగు కాలువల పనులు చేపట్టేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. ఇక నుంచి ఓపెన్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణ పనులు చేయవద్దని సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద 459 అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.7 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. నెలకు 25 భవనాల నిర్మాణం చొప్పున లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. మరోవైపు అసంపూర్తిగా ఉన్న 204 అంగన్ వాడీ భవనాల నిర్మాణాలను డిసెంబరు నెలాఖరుకల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది జిల్లాలో ఇప్పటివరకు 252 కి.మీ రహదారుల నిర్మాణం చేపట్టామన్నారు. గ్రామాల్లో గుత్తేదారులను గుర్తించి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనుల వేగవంతానికి సహకరించాలని సూచించారు. తొలుత మండలాల వారీగా అభివ ృద్ధిపనుల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఒంగోలు, కందుకూరు, మార్కాపురం ఈఈలు మారుతీరాం, త్రిమూర్తినాయుడు, జయరాందాస్ పాల్గొన్నారు.

## ఇద్దరు విద్యార్థులకు డెంగీ లక్షణాలు

చీమకుర్తి : చీమకుర్తి పట్టణానికి చెందిన ఇద్దరు విద్యార్థులు డెంగీ బారిన పడడంతో ఆయా శాఖల వారు అప్రమత్తమయ్యారు. గాంధీనగర్‌కు చెందిన విష్ణు సాకేత్, దిన్నే పురానికి చెందిన శ్రీలక్ష్మి డెంగీతో గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. డెంగీ లక్షణాలు నిర్ధారణ కావడంతో సంబంధిత శాఖల వారికి సమాచారం వెళ్లింది. ఈ నేపథ్యంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి, గ ృహనిర్మాణ శాఖ పీడీ శ్రీనివాసరావు... జ్వరాలు సోకిన విద్యార్థుల నివాస గ ృహ ప్రాంతాలను సందర్శించారు. రెండు ఇళ్లకు తాళాలు వేసి ఉన్న నేపథ్యంలో పరిసర నివాసితుల నుంచి సమాచారం సేకరించారు. డెంగీ కేసులు నమోదైన ప్రాంతంలో నగర పంచాయితీ, వ్కెద్య ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. కాలువలను శుభ్రం చేయించి దోమల మందు పిచికారీ చేయిం చారు. ఫాగింగ్ చేపట్టారు. పట్టణంలోని ఖాళీ స్థలాల్లో పెరిగి పోతున్న చిల్ల చెట్లు, పిచ్చి మొక్కల కారణంగా దోమలు ప్రబలు తున్నం దున... ఆయా స్థలాలను శుభ్రం చేసుకోవాలని యజమాను లకు తాఖీదులు జారీ చేయాలని కమిషనర్‌కు ప్రత్యేక అధికారి సూచించారు. తాఖీదులకు స్పందించని పక్షంలో నగర పంచాయతీ ద్వారా చిల్లచెట్లను తొలగించి... ఖర్చును స్థలం యజమానుల నుంచి వసూలు చేయాలని సూచించారు. పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుకు సంబంధించి ఈ నెల 7న మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. వ్కెద్యులు ప్రియంవద, జోన్స్, స్టాఫ్ నర్సు మేరీ, యూడీసీ సంధ్య తదితరుల నుంచి వివరాలు సేకరించారు.

ఘనంగా

## మల్లాలమ్మ విగ్రహ ప్రతిష్టాపన పూజలు

ఆధోని : పట్టణంలోని మేదరవీధిలో మల్లాలమ్మ విగ్రహ ప్రతిష్టాపన పూజలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మేదర సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లాలమ్మ విగ్రహంతో పాటు నాగ, మల్లిఖార్జున స్వామి, సింహవాహన విగ్రహాలను ప్రతిష్టించారు. పూజల్లో మాజీ ఎమ్మెల్యే రాశెట్టి రామయ్య, మనోజ్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, సంఘ పెద్దలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## బీసీలకు సామాజిక భద్రత కల్పించాలి



నెల్లూరు : బీసీలకు సామాజిక భద్రత కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ చట్టాల మాదిరిగా బీసీలకూ ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వట్టూరు సంపత్‌రాజు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆ సంఘ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని డీఆర్వో వెంకటసుబ్బయ్యకు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీసీ కులాల్లో సంచార జాతులు, భిక్షాటన చేసి దేశ సంచారులుగా, ఆటవిక సంస్క ృతిగల కులాలుగా ఉన్నాయని, వారిని కులంపేరుపై హీనంగా చూస్తున్నారని, వీరికి సామాజిక భద్రత కల్పించేలా బీసీ యాక్టు తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బీసీలకూ జనాభా నిష్పత్తి మేరకు ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. విదేశీయులైన ఆంగ్లో ఇండియన్లకు నామినేటెడ్ ఎమ్మెల్యే, ఎంపీలుగా అవకాశం కల్పిస్తున్నారని, ఈ దేశంలో పుట్టి అత్యంత వెనుకబడిన కులాలకు మాత్రం ఇవ్వడంలేదన్నారు.ఈ అవకాశం బీసీలకు కల్పించాలని, బీసీ ఉద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని, రాజ్యాంగ బద్ధమైన మండల్ కమిషన్, చట్టబద్ధమైన పార్లమెంటు కమిటీ నాచియన్ కమిటి బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు పెట్టాలని చేసిన సిఫార్సుమేరకు రిజర్వేషన్లు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 10న సీనియర్ సహాయకులకు కౌన్సెలింగ్

గుంటూరు : వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సీనియర్ సహాయకులకు ఉద్యోగోన్నతి కల్పించేందుకు ఈనెల 10న గుంటూరులో కౌన్సెలింగ్ ఏర్పాటు చేస్తూ ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకులు షాలినీదేవి ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అర్హులైన ఉద్యోగులకు సూపరింటెండెంట్లుగా పదోన్నతి ఇవ్వనున్నారు.

## 112 పాఠశాలల్లో ఆనందలహరి

ఒంగోలు : ఈ ఏడాది జిల్లాలోని 112 ప్రాథమిక పాఠశాలల్లో ఆనందలహరి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు సర్వశిక్షా అభియాన్ పీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. ఎస్ఎస్ఏ సమావేశ మందిరంలో ఈ కార్యక్రమంపై ఎంఈవోలకు అవగాహన కల్పించారు. పీవో మాట్లాడుతూ విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించి ఆటపాటల ద్వారా బోధన చేయడమే ఆనందలహరి లక్ష్యమన్నారు. జిల్లాలో మండలానికి రెండు చొప్పున... ఇద్దరు ఉపాధ్యాయులు పని చేస్తున్న 112 పాఠశాలలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 18వ తేదీ నుంచి అమలు చేస్తామన్నారు. అనంతరం ఇప్పటికే ప్రయోగాత్మకంగా ప్రారంభించిన మద్దిపాడు మండలం దొడ్డవరం పాఠశాలకు ఎంఈవోలను తీసుకెళ్లి అవగాహన కల్పించారు. శుక్రవారం మార్కాపురం, కందుకూరు డివిజన్ల ఎంఈవోలకు అవగాహన కల్పించనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ఏఎంవో శామ్యూల్, రిసోర్సుపర్సన్లు పాల్గొన్నారు.

## సమన్వయంతో మాతాశిశు మరణాలు నివారించాలి

కర్నూలు : జిల్లాలో మాతా, శిశు మరణాల రేటు అధికంగా ఉందని.. వైద్య ఆరోగ్యం, స్త్రీశిశు సంక్షేమశాఖ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఎస్.సత్యనారాయణ అన్నారు. స్థానిక సమావేశ మందిరంలో ఆయా శాఖల సమన్వయ కమిటీతో సమావేశం నిర్వహించారు. రెండో జేసీ రామస్వామి, డీఎంఅండ్‌హెచ్‌వో డా.నరసింహులు, ఐసీడీఎస్ పీడీ జుబేదాబేగం, ముఖ్య ప్రణాళికశాఖ జేడీ ఆనంద్‌నాయక్, డీసీహెచ్ఎస్ డా.రామ కృష్ణ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా గ్రామీణుల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని, మాతాశిశు మరణాలను అరికట్టడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్కెద్యులు, సీడీపీవోలు, ఆశా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రతినెలా సమావేశాలు నిర్వహించి ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీలు తక్కువ బరువుతో ఉన్న శిశువులను గుర్తించి ప్రత్యేకంగా నమోదు చేయాలన్నారు.

## మేధస్సుకు మెరుగులుదిద్దే ప్రతిభ ఉపాధ్యాయులదే: ఎంపీ మేకపాటి

నెల్లూరు : మేధస్సు మన జాతి ఆస్తి.. ఆ మేధస్సుకు మెరుగులు దిద్ది తరతరాలుగా విద్యార్థులను అగ్రగణ్యులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. వికాస్ ప్రజాహిత సేవా సమితి అధ్యక్షుడు కర్తం ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో సరస్వతినగర్‌లోని మోడరన్ స్కూల్ ఆడిటోరియంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులకు విశిష్ట సేవా పురస్కార ప్రదాన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సక్రమమైన విద్యను అందించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైన ఉందన్నారు. సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన సుందర్ పిచాయ్, సత్య నాదెళ్లలు అంతర్జాతీయ కీర్తిని సాధించటంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదన్నారు.

ఉత్తమ విలువలు పాటించే ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించే బాధ్యతలను వికాస్ ప్రజాహిత సేవా సమతి తీసుకోవడం అభినందనీయమన్నారు. నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో మరిచిపోలేనిది ఉపాధ్యాయులనేనన్నారు. నేడున్న విద్యా విధానం మెరుగు పడాల్సిన అవసరం ఉందన్నారు. వికాస్ ప్రజాహిత సేవా సమితి అధ్యక్షుడు కర్తం ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ అత్యుత్తమైన సమాజాన్ని నిర్మించటంలో కీలక పాత్రను పోషిస్తున్న అధ్యాపకులను సత్కరించుకోవాల్సిన బాధ్యతను గుర్తించి ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పురస్కారాలను అందుకున్న డీవీ సురేష్‌రావు, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న నూతలపాటి వెంక టేశ్వర్లు, తుమ్మగుంట వెంకటక ృష?కుమార్‌లతో పాటు మరో 50 మంది ఉపాధ్యాయులను విశిష్ట సేవా పురస్కారాలను అంద జేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, మోడరన్‌స్కూల్ డైరెక్టర్ వాకాటి విజయకుమార్‌రెడ్డి, పలువురు ప్రముఖులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

## ప్రతి ఇంజినీరు 24గంటలు పనిచేయాలి

### జలవనరులశాఖ ఇంజినీర్లతో సీఈ నారాయణరెడ్డి



కర్నూలు : 'ఆయకట్టు రైతులకు సాగునీరు ఇవ్వడమే మన లక్ష్యం.. అదే మన ధ్యేయం కావాలి.. కష్టపడి పంటలు పండించే అన్నదాతకు అండగా నిలిచి.. వారిలో మనోస్థైర్యం, నమ్మకం కలిగించే విధంగా విధులు నిర్వహించాలి.. ఇక మొక్కుబడి విధులకు అవకాశం లేదు.. జిల్లాలోని అన్ని ప్రధాన కాల్వల వెంట నిరంతరం అప్రమత్తంగా ఉండాలి.. ఎక్కడా ఏచిన్న పొరబాటు జరిగినా.. ఇటు ప్రభుత్వంతో.. అటు రైతులతో చెడ్డపేరు వస్తుంది.. కాల్వల్లో నీటి ప్రవాహం పూర్తయ్యే వరకు ప్రతి ఇంజినీరు 24శ్రీ7 బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి. బనగానపల్లి వద్ద ఎస్ఆర్‌బీసీకి పడిన గండి ప్రతి ఇంజినీరుకు ఒక గుణపాఠం కావాలి" అని జలవనరులశాఖ ముఖ్య ఇంజినీరు సి.నారాయణ రెడ్డి హెచ్చరించారు. కర్నూలులోని సీఈ కార్యాలయంలో జిల్లాలోని అన్ని విభాగాల ఇంజినీర్లతో నారాయణరెడ్డి సమావేశం నిర్వహించారు. వాస్తవానికి ఈ సమావేశం కలెక్టరు నిర్వహించాల్సి ఉంది. ఆయన సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించేందుకు వెళ్లడంతో సీఈ నిర్వహించారు. కలెక్టరు మరోసారి నిర్వహించ నున్నారు. జిల్లాలోని అన్ని జలాశయాలు, కాల్వలకు సమ ృద్ధిగా నీరు రావడంతో ్నఅప్రమతంగా ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని నారాయణరెడ్డి ఘాటుగానే హెచ్చరించారు. కొందరు ఇంజినీర్లను సున్నితంగా మందలించారు. కాల్వలపై పర్యవేక్షణ, పరిశీలన లేకపోవడం వల్లే.. ఇటీవల బనగానపల్లి వద్ద కాల్వకు గండి పడిందని, ముందుస్తు జాగ్రత్తలు తీసుకొని ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదాని చురకలు వేశారు. సమావేశంలో ఎస్ఈలు ఎస్.చంద్రశేఖర్‌రావు, రాఘవరెడ్డి, సూర్యకుమార్, రాంబాబు, సూర్యకుమార్, ఈఈలు సుబ్బ రాయుడు, పాపారావు, గంగయ్య,చెంగయ్యకుమార్, ఎన్.పుల్లా రావు, శ్రీనివాసరెడ్డి, తోపాటు డీఈఈ లు పాల్గొన్నారు.

## నూటా అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్

ఏఎన్‌యూ : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అధ్యాపకుల సంఘం (నూటా) అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల 24వ తేదీన అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, కోశాధికారి, ఆర్ట్స్, సైన్స్ విభాగాల నుంచి నలుగురు ప్రతినిధుల కోసం ఎన్నిక నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి ఆచార్య వరప్రసాద మూర్తి తెలిపారు. ఈనెల 9 నుంచి నామినేషన్లు, 18న ఉపసంహరణ ఉంటాయన్నారు. ఒంగోలు పీజీ కేంద్రంలో పనిచేసే వారికోసం ఈనెల 23న పోస్టల్ బ్యాలెట్ నిర్వహించనున్నట్లు చెప్పారు. 24వ తేదీ ఉదయం 10 నుంచి 2 గంటల వరకు పోలింగ్, 3 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామని వరప్రసాద మూర్తి వెల్లడించారు.

నూటా నిబంధనల ప్రకారం రాష్ట్ర రాజధానిలో ఉండే విశ్వవిద్యాలయంలో అధ్యాపకుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యే వ్యక్తి ఉపాధ్యాయుల సమాఖ్య కూడా అధ్యక్షులవుతారు. గతంలో హైదరాబాద్‌లో ఉన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు ఉపాధ్యాయుల సమాఖ్యకు ప్రాతినిధ్యం వహించారు. రాష్ట్ర విభజన అనంతరం రాజధాని ప్రాంతంలో ఉన్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి ఈ సారి అవకాశం లభించింది. అధ్యాపకుల సంఘం అధ్యక్షుడిగా గెలిచిన వ్యక్తి ఉపాధ్యాయుల సమాఖ్యకు ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంది.

## ఎన్టీఆర్ వైద్యసేవ యాప్‌కు విస్తృత ప్రచారం

ఒంగోలు : ఎన్టీఆర్ వ్కెద్యసేవ ద్వారా అమలు చేస్తున్న పథకాలు, సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఇటీవల ప్రవేశపెట్టిన యాప్‌కు విస్త ృత ప్రచారం కల్పిస్తున్నామని జిల్లా సమన్వయ కర్త డాక్టర్ టి.రాజేష్‌కుమార్ తెలిపారు. ఎంప్లాయిమెంట్ హెల్త్ స్కీమ్, వర్కింగ్ జర్నలిస్టుల ఆరోగ్య పథకం, పథకాలు అమలు చేస్తున్న వైద్యశాలలు, ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా చేసే శస్త్రచికిత్సలు, హెల్త్‌కార్డుల వివరాలు తదితర సమాచారం మొత్తాన్ని ఈ యాప్‌లో నిక్షిప్తం చేసినట్లు తెలిపారు.

ఈ వివరాలు తెలుసుకునేందుకు స్మార్ట్‌ఫోన్‌లో ఇంటర్నెట్ సాయంతో ప్లేస్టోర్ నుంచి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ఫోన్ లేని వారు నెట్‌వర్క్ ఆస్పత్రులకు వెళ్లి ఆరోగ్యమిత్రల ద్వారా వివరాలు తెలుసుకోవచ్చన్నారు.

## 2018కి మరింత అద్భుతంగా దర్గాను తీర్చిదిద్దుతాం

- సమష్టి కృషితో రొట్టెల పండుగ విజయవంతం
- మంత్రి నారాయణ





నెల్లూరు : 2018కి మరింత అత్యంత అద్భుతంగా బారాషహీద్ దర్గాను తీర్చిదిద్దుతామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ ముగింపు సందఠరేగా దర్గా కమిటీ ఛైర్మన్ షేక్ సిద్దిక్ ఆధ్వర్యంలో పలువురు అధికారులకు గురువారం రాత్రి మెమోంటోలను అందచేశారు. ఈ సందఠరేగా మంత్రి మాట్లాడుతూ అందరి సమన్వయంతోనే రొట్టెల పండుగను విజయవంతం చేసినట్లు తెలిపారు. దర్గాలో ఈసారి రోడ్లు విస్తరణ పనులు, ఘాట్‌ను అభివ ృద్ధి చేయించామన్నారు. 2018 రొట్టెల పండుగకు దర్గాను అత్యున్నతంగా తీర్చిదిద్ది, 365 రోజులు భక్తుల దర్శించుకునేలా పవిత్ర స్థలంగా తయారు చేస్తామన్నారు. అలాగే శాశ్వత వాణిజ్య సముదాయ దుకాణాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇరుకుళల పరమేశ్వరీ వరకు కలుపుతూ అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. దర్గాకు 15లక్షల మంది భక్తులు వచ్చారని, కోటి మంది భక్తులు వచ్చేలా అభివ ృద్ధి కార్యక్రమాలు ఇక్కడ చేపడతామన్నారు. మేయర్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ దర్గాను అన్ని రకాలుగా అభివృద్ధిచేయడం జరిగిందని, ఇంకా చేస్తామని, ఇన్ని కార్యక్రమాలు చేసినా ఒక్క శిలాఫలకం వేయలేదని, గత ప్రభుత్వం పనులు చేయకుండానే పెద్ద పైలాన్ వేసిందన్నారు. పండుగను అన్ని శాఖల కృషితో విజయవంతం చేసినట్లు తెలిపారు. జేసీ ఇంతియాజ్ మాట్లాడుతూ రొట్టెల పండుగ కోసం అన్నిశాఖలు సమన్వయంతో పనిచేశాయని అభినందించారు.

మాజీ మంత్రి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, దర్గా కమిటీ ఛైర్మన్ షేక్ సిద్దిఖ్ మాట్లాడారు. అనంతరం అన్ని శాఖల అధికారులకు మెమోంటోలు అందచేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ హరిత, కమిషనర్ ఢిల్లీరావు, విజయడ్కెరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీదా మస్తాన్‌రావు, నుడా డ్కెరెక్టర్ ఖాజావలి, వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్లు మహమ్మద్ హుసేన్, ఖాజామస్తాన్, దర్గా కమిటీ కార్యదర్శి సలీం, ఖాదర్‌బాష తదితరులు పాల్గొన్నారు.


**ఉత్తర రైల్వే**

**టెండరు ప్రకటన నోటీసు నెం. 196-ఎస్/71/2017-18/టెండరు నోటీసు/టిఎస్/యాంటీ థెఫ్ట్ ఇఆర్‌సి/ఇఆర్‌సి-జె**

చీఫ్ ఇంజనీర్/టిఎస్‌పి, ఉత్తర రైల్వే, హెడ్‌క్వార్టర్స్ ఆఫీసు, బరోడా హౌస్, న్యూఢిల్లీ-110001 వారు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా దిగువ పనుల కొరకు టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

| క్ర. సం. | టెండరు నెం. | సంక్షిప్త వివరణ & డిఆర్‌జి నెం. | పరిమాణం | టెండరు ధర రూ.ల్లో | ధరావత్తు సొమ్ము రూ.ల్లో | టెండరు విలువ రూ.ల్లో | తెరుచు తేది & సమయం | పూర్తికావల్సిన కాల వ్యవధి |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 211-2557-2017-18 | **తయారీ మరియు సరాఫరా** **ఐటం1:** ప్రస్తుత తేది సవరణ ప్రకారం యాంటీ తెఫ్ట్ ఇఆర్‌సితో ఉపయోగించేదుకై స్ప్రింగు స్టీలు సర్‌క్లిస్ కొరకు ఐఆర్‌ఎస్ స్పెసిఫికేషన్, ఐఆర్‌ఎస్ స్పెసిఫికేషన్ మరియు సరికొత్త సవరణతో ఆర్‌డిఎస్‌ఓ డ్రాయింగ్ నెం. టి-6254 & 6255నకు సర్‌క్లిప్‌తో 60 కేజి/52కేజి పట్టాల కొరకు యాంటీ తెఫ్ట్ ఎలాస్టిక్ రైలు క్లిప్పులు **ఐటం2:** ప్రస్తుత తేది నాటికి సరికొత్త సవరణతో అక్టోబరు 2016 యొక్క సవరణ నెం.2తో ఇఆర్‌సి-జె (ప్రొవిజనల్) సవరణ-1994 కొరకు ఐఆర్‌ఎస్ స్పెసిఫికేషన్ ప్రకారం ఆర్‌డిఎస్‌ఓ డ్రాయింగ్ నెం. టి-8258కు కాంక్రీట్ స్లీపర్లపై ఫిష్ ప్లేటెడ్ జాయింట్లకై ఎలాస్టిక్ ఏటా క్లిప్పులు. | ఐటం 1-321735 నెం.లు ఐటం 2-396556 నెం.లు | లేదు | 5,00,000/- | 4,78,91,606.93 | 27.10. 2017 14.30 గం.ల వద్ద | 10 నెలలు |

**సూచన:** 1. పూర్తి సమాచారముతో పాటు టెండరు డాక్యుమెంటు, పై ఇ-ప్రొక్యూర్‌మెంటు టెండరు వివరాలను వెబ్‌సైటు: "http://www.ireps.gov.in" & www.nr.indian-railways.gov.in లో వెబ్‌సైటును దర్శించి పొందవచ్చును.

టెండరు ప్రకటన నోటీసు నెం. 196-ఎస్/71/2017-18/టెండరు నోటీసు/టిఎస్/యాంటీ థెఫ్ట్ ఇఆర్‌సి/ఇఆర్‌సి-జె తేది: 06.10.17

**3044/2017**

వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు

విజయభాను

## సంపాదకీయం

### పునరాలోచించాలి

నల్లడబ్బును వెలికితీసే పేర ఎలాంటి కసరత్తు లేకుండానే పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ అమలు నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ నిర్ణయాల తర్వాత జనం ఎదుర్కొన్న కష్టాలు, కన్నీళ్ల వాస్తవాన్ని చూపాయి. ఈ పరిస్థితుల్లోంచే బీజేపీలో అంతర్గతంగా రగులుతున్న అసమ్మతి యశ్వంత్ సిన్హా, అరుణ్‌శౌరీ రూపంలో బహిర్గతమైంది. ఒకరకంగా మోదీ ప్రభుత్వ విధానాలపై ప్రతిపక్షాల విమర్శలకన్నా, సొంతపార్టీ అసమ్మతి సెగలే మోదీ మాటల్లో మెత కతనాన్ని తీసుకువచ్చాయి. ఇప్పటికైనా మోదీ రాజకీయ, ఆర్థిక విధానాల అమలులో పునరాలోచనలకు బీజం పడటం ఆహ్వానించదగినది. మూడేండ్ల పాలనా అనుభవమో, ఇంటా బయటా ఎదురవుతున్న విమర్శనాస్త్రాలో ఏమో గానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీలో మార్పు కనిపిస్తున్నది. పాలనాపగ్గాలు చేపట్టిన నాటి నుంచి ఎదురే లేదన్నట్లుగా తనదైన శైలిలో పాలనా విధాన నిర్ణయాల్లో దూకుడుగా వ్యవహరించారు. కానీ మోదీ మొదటిసారి ఎవరి విమర్శలనైనా స్వీకరిస్తామనటం ఆహ్వానించదగ్గ పరిణామం. ఆయనలో వచ్చిన మార్పునకు ఇది సంకేతం. ఢిల్లీలో జరిగిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసీఎస్ఐ) 50వ వార్షికోత్సవాల ప్రారంభ వేడుకను వేదికగా చేసుకొని చేసిన సుదీర్ఘ ప్రసంగంలో ఈ మార్పు స్పష్టంగా కనిపించింది. ప్రజాకర్షక విధానాల తో ప్రశంసలు పొందడం కన్నా సంస్థాగత సంస్కరణలు తీసుకురావటానికి ప్రాధాన్యమిస్తామన్నారు. మందగించిన జీడీపీ వృద్ధిరేటుపై ప్రతిపక్షాలతో పాటు, బీజేపీ పాతకాపుల నుంచి ఎదురవుతున్న విమర్శలను నిరాశావాదుల మాటలని తిప్పికొడుతూనే, విమర్శలు ఎంతటివై నా స్వీకరిస్తామన్నారు. వాటితో అవసరమైనచోట మార్పులు చేసుకుంటామని తెలుపడం మంచి పరిణామం. అయితే తన సంస్కరణల బాట కొనసాగుతుంది అన్నారు. తాత్కాలిక అవరోధాలను చూసి బెంబేలెత్తాల్సిన అవసరం లేదని ప్రధాని భరోసా ఇస్తున్నారు. తగ్గిన స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధిరేటును పెంచేందుకు కఠిన నిర్ణయాలు తీసుకోవటానికి సంశయించబోమన్నారు. గత రెండు త్రైమాసికాల్లో జీడీపీ వృద్ధిరేటు 5.7గా నమోదైంది. దీన్నే పెద్ద వినాశనంగా చెబుతున్న వారు పది శాతం ఉన్న ద్రవ్యోల్బణాన్ని 2.5 శాతానికి తగ్గించాం. కానీ దాన్ని చూడటానికి నిరాకరిస్తున్నారని విమర్శించారు. రానున్నరోజుల్లో క్రమంగా ఆశించినస్థాయిలో వృద్ధిరే టు చేరుకుంటుందని అన్నారు. దీనికోసం అవసరమైతే ఎలాంటి కఠిన నిర్ణయాలకైనా వెనుకాడబోమని వివరణ ఇచ్చారు. మోదీ సహజశైలికి భిన్నంగా ఉన్న ఈ వివరణల వెనుక పెద్ద కారణమే ఉన్నది. మోదీ ఎన్నికల సందర్భంలో చెప్పిన విదేశాల్లో మూలుగుతున్న నల్లడబ్బును వెనక్కి తెస్తామన్న మాట ఆచరణ సాధ్యం కాలేదు. దేశ ఆర్థిక వ్యవస్థలో సమూల మార్పునకు శ్రీకారం చుట్టి దేశాన్ని ఆర్థికాభివృద్ధికి జవం, జీవంగా మారుతాయన్న పెద్దనోట్ల రద్దు, వస్తుసేవలపన్ను విధానం (జీఎస్టీ) ఆశించిన ఫలితాలు రాలేదు. కానీ జనానికి కష్టాలే మిగిల్చాయన్నది సత్యం. ఈ నేపథ్యంలోంచే జీఎస్టీ అమలులో చిన్న, మధ్య తరహా కంపెనీలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించాల్సిందిగా జీఎస్టీ మండలిని కోరారు. జీఎస్టీలో ఉన్న లోపాలన్నింటినీ సరిదిద్దుతామనడం ముదావహం. ఎనభైయవ దశకంలో రెండు పార్లమెంటు సీట్లకే పరిమితమైన బీజేపీని ఎల్‌కే అద్వానీ రథయాత్ర పేరుతో, రామజన్మభూమి అంశంతో నిర్ణయాత్మకశక్తిగా మార్చారు. వాజపేయికి ఉన్న వ్యక్తిగత పలుకుబడి, త్యాగశీలత, కార్యదక్షత ఆయన్ను సంకీర్ణప్రభుత్వాధినేతగా చేసినా అది మూణ్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. ఈ నేపథ్యంలో ఏనాటికైనా బీజేపీ తన సొంత కాళ్లపై నిలిచి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే కాలం వస్తుందా అన్న సందేహం ఉండేది. ఈ తరుణంలో ఎవరూ ఊహించని రీతిలో బీజేపీకి ఢిల్లీ పీఠాన్ని అందించిన ఘనత మోదీకి దక్కింది. గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ దేశ రాజకీయాలను ప్రభావితం చేశారు. అంతేకాదు బీజేపీలోనూ ఎదురులేని నేతగా ఎదిగివచ్చారు. ఈ క్రమంలో బీజేపీలో అద్వానీ, యశ్వంత్‌సిన్హా, అరుణ్‌శౌరీ లాంటి పాతతరం నాయకత్వాన్ని పూర్తిగా పక్క కుపెట్టే సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకొని అందరినీ ఆశ్చర్యపరిచారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ తనదైన దూకుడుతో అభివృద్ధి విధానంతో ఎంతపేరు సంపాదించుకున్నారో, ఆ రాష్ట్రంలో జరిగిన మత కలహాలతో నూ వివాదాస్పదమయ్యారు. చివరికి అదే దూకుడు ఆయనకు బలంగా మారింది. సరిగ్గా ఇలాంటి పరిస్థితుల్లోనే ప్రధానిగా తనదైన ముద్రతో విధాన నిర్ణయాలు తీసుకున్నారు. స్వాతంత్ర్యానంతర ఆధునిక భారతాన్ని రూపుదిద్దటంలో తనదైన పాత్ర వహించిన ప్రణాళికా సం ఘాన్ని రద్దు చేయడం మొదటిది.

# నటుడిని దొంగ అనుకుని..

## కాల్పులు జరిపిన పోలీస్



అమెరికా: ఓ నటుడిని దొంగ అనుకుని అతనిపైకాల్పులు జరిపాడు ఓ పోలీస్ అధికారి. అతని అదృష్టం బాగుండి బుల్లెట్ పక్కనున్న గోడకు తగలడంతో బతికిపోయాడు. ఈ ఘటన అమెరికాలోని ఇండియానాలో చోటుచేసుకుంది.

వివరాల్లోకెళితే.. ఇండియానాలోని స్థానిక బ్యాంక్ ముందు చిత్రబృందం షటింగ్ జరుపు తోంది. ఇందులో భాగంగా హాలీవుడ్ నటుడు జెఫ్ డఫ్ దొంగ పాత్రలో నటిస్తున్నారు. ఈ నేపథ్యంలో అతను బ్యాంక్‌లో దొంగతనానికి వెళ్లాడు. అది చూసిన క్రాఫోర్డ్‌విల్లే డిపార్ట్‌మెంట్‌కి చెందిన ఓ పోలీస్ అధికారి జెఫ్ చేతిలో డూప్లికేట్ గన్ను చూసి నిజంగానే దొంగతనానికి వచ్చాడనుకుని అతనికి గన్ను గురిపెట్టాడు.

అది చూసిన చిత్ర బృందంలోని సభ్యులు.. గన్ను పారేయండి. ఇది సినిమా షటింగ్. అతను నిజమైన దొంగ కాదు అని అరిచారు. అప్పటికే ఆ పోలీస్ జెఫ్‌పై కాల్పులు జరిపాడు. కానీ పక్కనే ఉన్న గోడకి తగలడంతో అతను బతికిపోయాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను డిపార్ట్‌మెంట్ యూట్యూబ్‌లో విడుదల చేయడంతో వైరల్ అవుతోంది.

# గవర్నర్‌గా పురోహిత్ ప్రమాణస్వీకారం



చెన్నై : తమిళనాడు గవర్నర్‌గా బన్వరిలాల్ పురోహిత్ ప్రమాణస్వీకారం చేశారు. చెన్నైలోని రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఇందిరా బెనర్జీ పురోహిత్ చేత గవర్నర్‌గా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు ముఖ్య మంత్రి పళనిస్వామి, ఆయన మంత్రివర్గ సహచరులు, ప్రతిపక్షనేత స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు. ఇప్పటి వరకు మహారాష్ట్ర గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు తమిళనాడు ఇన్‌ఛార్జ్ గవర్నర్‌గా పనిచేయగా.. ఆయన స్థానంలో కేంద్రం తమిళనాడుకు పురోహిత్‌ను నియమించింది.

# దేవాలయాలకు దళిత పూజారులు

తిరువనంతపురం : కేరళ ట్రావన్‌కోర్ దేవస్వోమ్ బోర్డు (టీడీబీ) ఆధ్వర్యంలోని దేవాలయాల్లో దళిత పూజారులు నియమితులు కాబోతున్నారు. 36 మంది బ్రాహ్మణేతరులను పూజారులుగా నియమించాలని కేరళ దేవస్వోమ్ రిక్రూట్‌మెంట్ బోర్డు సిఫారసు చేసింది. వీరిలో ఆరుగురు దళితులు ఉన్నారు. పూజారులుగా దళితులను నియమించాలని సిఫారసు చేయడం ఇదే తొలిసారి. పార్ట్ టైమ్ పూజారుల నియామకంకోసం రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించినట్లు బోర్డు ప్రకటించింది.

దేవస్వోమ్ మంత్రి కడకంపల్లి రామచంద్రన్ మాట్లాడుతూ అభ్యర్థుల ఎంపికలో అవినీతికి తావుండరాదని, రిజర్వేషన్ నిబంధనలు, ప్రతిభ ఆధారంగా నియామకాలు జరగాలని తెలిపారు.


మొత్తం 62 మంది పూజారుల నియామకానికి బోర్డు సిఫారసు చేసింది. వీరిలో 26 మంది అగ్ర కులస్థులు ఉన్నారు.

బోర్డు ఆధ్వర్యంలో 1,248 దేవాలయాలు ఉన్నాయి. వీటిలో అయ్యప్పస్వామి దేవాలయం ఒకటి.

## అదే జరిగితే మమ్మల్ని ఎవరూ ఆపలేరు... అమెరికాలో పాక్ మంత్రి..

వాషింగ్టన్: భారత్‌పై పాకిస్తాన్ మరోసారి బెదిరింపుల పర్వానికి దిగింది. తమ దేశంలోని అణు స్థావరాలపై సర్జికల్ దాడులు చేయాలని ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి ఖవాజా మహ్మద్ అసిఫ్ హెచ్చరించారు. సర్జికల్ దాడులు జరిగితే పాకిస్తాన్‌ను ఆపడం ఎవరితరం కాదని పేర్కొన్నారు. ఈ మేరకు పాకిస్తాన్ ప్రముఖ పత్రిక డాన్ ఓ కథనం ప్రచురించింది.

వాషింగ్టన్‌లోని అమెరికా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పీస్ వేదికగా అసిఫ్ ప్రసంగిస్తూ... పాకిస్తాన్ అణుస్థావరాలపై సర్జికల్ దాడులు చేస్తామని భారత ఎయిర్ చీఫ్ అంటున్నారు. అదే జరిగితే... మమ్మల్ని అడ్డుకోవడం ఎవరితరం కాదు. నేను ఇంతకు మించి అమర్యాదగా మాట్లాడితే బాగుండదు... అని చెప్పుకొచ్చారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత జఠిలం చేసేవిధంగా భారత నాయకులు మాట్లాడవద్దంటూ విజ్ఞప్తి చేశారు. మూడు రోజుల అధికారిక పర్యటన కోసం అసిఫ్ ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు.




భారత్‌పై దాడిచేసేందుకు తమ వద్ద అణ్వాయుధాలు సిద్ధంగా ఉన్నాయన్న పాకిస్తాన్ వ్యాఖ్యలపై గురవారం భారత్ ఎయిర్ చీఫ్ మార్షల్ బీఎస్ ధనోవా స్పందించిన సంగతి తెలిసిందే. మీడియా అడిగిన ఓ ప్రశ్నకు సమాధానం చెబుతూ.. సరిహద్దు పొడవునా శత్రు స్థావరాలను గుర్తించి, గురిపెట్టి, దాడిచేయగల సత్తా భారత వైమానిక దళానికి ఉంది.. అని పేర్కొన్నారు.

# పుడమి తల్లికి పున్నమి హారతి!

## 'సీగి' ఉత్సవ జోరు

హుబ్బళ్లి : సమృద్ధిగా పంటలు పండాలని భూదేవిని ప్రార్థిస్తూ సీగి పౌర్ణమిని ఘనంగా రైతులు నిర్వహించారు. పొలాలన్నీ రైతులతో సందడిగా కనిపించాయి. సింగా రించిన ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లలో ఉదయాన్నే పొలాలకు చేరిన రైతులు అక్కడే వివిధ భక్ష్యాలను సిద్ధంచేసి ఆత్మీయులు, సన్నిహితులతో కలిసి భోజనం చేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు పొద్దుతిరుగుడు, జొన్న, మిరప, ఉల్లి తదితర పంటలతో పొలాలు కళకళ లాడు తున్నాయి. ఈ కారణంగా రైతులు పండుగను మరింత ఘనంగా ఆచరించారు.

## కవి సమయం

### దేవుని గుడిలో దివ్వెలు

కర్షకుడా - కర్షకుడా ఏకంకండి
ఏకమై యీ దేశాన్ని పాలించండి ॥కర్ష॥
పగలనక - రాత్రనక - ఎండనక - వాననక,
కొండలు - గుట్టలు పిండిగజేసి
బీడులు గాడులు ఏకం చేసి
సాగును సేసా ఓరన్నా
నాగలి పట్టే రైతన్న ॥కర్ష॥
నీరక్తపు బిందువులే, చెమటగా మారింది
ఆవిరైపోయింది - వర్షములా కురిసింది
బీటులైన భూమిన్నైన, వాడిపోయే సెల్లన్నైన
వర్షాలు కురిసినావి, వరిసేళ్లు పండినాయి
భూమాత మనపైన కరుణించింది
ధనలక్ష్మీ మన యింట వెలిసిల్లింది
పండుగలు వచ్చినాయి - బంధువులు వచ్చినారు
కొడుకులు కోడళ్లతోనూ - కూతుళ్ల అల్లుళ్లతోను
పిల్లా పాపలతోను చక్కనైన ఇల్లాలితో
హాయి హాయి గున్నావు ఓరన్నా- నీ స్వేచ్ఛకు
ఎదురులేదు రైతన్నా ॥కర్ష॥
వీధి వీధి జానపదలు - హరికథలు- బుర్రకథలు
సాములు గరిడీలు - బాజాలు భజంత్రీలు
ఇంటింటను శుభం పలుకు బసవుని మెడలో గంటలు
ప్రకృతిమాత నిలయమైన చల్లన్నైన పల్లెటూళ్లు
దేశానికి తిండిపెట్టే త్యాగధనులు రైతన్నలు
దేశమంతా వెలుగునిచ్చే దేవుని గుడిలో దివ్వెలు
రైతన్నలు దేవుని గుడిలో దివ్వెలు ॥కర్ష॥


...కవితా రచన
కొయ్య హరిహరరెడ్డి

# పంచాంగం

మాసం : అశ్వీయుజ ; తిథి : విదియ రా.9.16; అశ్విని రా.8.19; సా.వ.4.27ల 6.00 తె.వ.5.28ల

శనివారం 07-10-2017

**మేషం** : ఉత్తర ప్రత్యు త్తరాలు సంతృప్తిగా సాగుతాయి. సతీసమేతంగా ఒక పుణ్య క్షేత్రాన్ని సందర్శిస్తారు.ఊహించని సంఘటనలు జరుగును. ఆప్తిమిత్రులతో విరోధాలు, ప్రయాణాలయందు ఇక్కట్లు, ఆరోగ్యవిషయమై జాగ్రత్త అవసరం. ఔషధ సేవనం చేస్తారు. **వృషభం** : చేయి వృత్తి వ్యాపారాలు అనుకూలిస్తాయి. ఆరోగ్యం బాగుండును. కొంత ఉపశాంతి కలుగుతుంది. లావాదేవీలు అనుకూలించును. బంధుమిత్రులతో ఇష్టాగోష్ఠి. **మిథునం** : నూతన వ్యవహారాలు లభిస్తాయి. క్లిష్ట సమస్యలనుంచి పరిష్కారం కలుగును. నూతన పరిచయాలు పెరుగును. ఆదాయం బాగుంటుంది. స్పెక్యులేషన్ అనుకూలం, తీర్థయాత్రలు చేయిదురు. **కర్కాటకం** : కట్టడాల అక్ర మాల నిర్మాణంలో సమస్య లను ఎదుర్కొంటారు. నోరు అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. సినిమా, విద్యా, సాంస్కృతిక కార్యక్రమాలలో చురు కుగా పాల్గొంటారు. విందులలో పరిమితి పాటిం చండి. **సింహం** : కొన్ని విలువైన వస్తువులు అనుకోకుండా కొనుగోలు చేస్తారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగంలో వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. పాత మిత్రుల కలయిక సంతృప్తి నిస్తుంది. కొబ్బరి, పండ్లు, పూలు, చల్లని పానీయ వ్యాపారులకు లాభదాయకం. **కన్య** : బంధువుల ఆకస్మిక రాక ఇబ్బందిని కలిగిస్తుంది. ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు ఫలిస్తాయి. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది. రాజకీయాలలో వారు ప్రత్యర్థుల వల్ల సమస్యలు ఎదుర్కొంటారు. **తుల** : ఎటువంటి సమస్యలనైనా ధీటుగా ఎదుర్కొంటారు. స్త్రీల వాక్ చాతుర్యంనకు, తెలివితేటలకు మంచి గుర్తింపు, రాణంపు లభిస్తుంది. మీ చిన్నారుల కోసం నూతన పథకాలు వేసి జయం పొంద గలుగుతారు. **వృశ్చికం** : స్త్రీలు విందు, వినోదాలలో చురుకుగా వ్యవ హరించి పలువురిని ఆకట్టుకుంటారు. ఇతరులకు వాహనం ఇవ్వడం వల్ల ఇబ్బం దులు ఎదుర్కోక తప్పదు. సోదరీ సోదరులతో ఏకీభవించలేకపోతారు. **ధనుస్సు** : సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టు కుంటారు. ఖర్చులు అదుపు కోకపోగా మరింత ధన వ్యయం అవుతుంది. ప్రయా ణాలలో నూతన వ్యక్తుల పరిచయం మీ కెంతో సంతృప్తినిస్తుంది. మిత్రులపై ఉంచిన నమ్మకం వమ్ము అయ్యే ఆస్కారం ఉంది. దంపతుల మధ్య అవగాహనా లోపం. **మకరం** : పెంపుడు జంతువుల గురించి ఆందోళన చెందుతారు. స్త్రీలకు అలం కరణలు, ఆభరణాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. దూర ప్రయాణాలలో వస్తువులపట్ల మెళుకువ, ఏకాగ్రత అవసరం. **కుంభం** : ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు తాత్కాలికమేనని గమనించి శ్రమించండి అనుకున్నది సాధిస్తారు. ముఖ్యుల రాకపోకలు, ఊహించని ఖర్చులు ఎదుర్కోక తప్పదు. వివాహ, రుణ యత్నాలు అనుకూలించగలవు. **మీనం** :వ్యాపార లావాదేవీలు అనుకూలత. ఆర్థి కంగా బాగుంటుంది. పనులయందు కొన్ని ఇబ్బందు లుండును. అధికారులు వత్తిడి, శతృమూలకంగా భయాందోళన, కుటుంబ వ్యక్తులతో విరోధం, దుబారా ఖర్చులు, అకాల భోజనం, నిద్ర ఇబ్బంది కలుగును.



# ధర్మో రక్షతి రక్షితః

## సంకీర్తన

ధర్మబద్ధంగా నడచుకోవడం అంత సులువూ కాదు... అంత కష్టమూ కాదు అనిపిస్తుంది. ముందు ధర్మ సూక్ష్మాలు అవగాహన చేసుకుని, వాటిని వీలైనంత ఆచరించడానికి ప్రయత్నిస్తే ఈ రోజుల్లో కూడా తగినంత ధర్మ చింతనతో సుఖంగా జీవించవచ్చు. అందుకు ముందుగా మన ఇంద్రియాల్ని అదుపులో ఉంచుకోడానికి నిత్యం ప్రయత్నిస్తుం డటమే.

**మండల దీక్ష రహస్యం:**

మానవ శరీరానికి ఒక వింత ప్రవృత్తి ఉంది. మన శరీరానికి, మనసుకీ ఏది అలవాటు చేయాలన్నా 41రోజులు పడుతుంది. అలాగే ఏ అలవాటు మాను కోవాలన్నా అంతే కాలవ్యవధి పడుతుంది. ఈ కోణంలో ఋషులు ఏర్పరచినవే దీక్షలు. యజ్ఞ, యాగాది క్రతువుల్లో కూడా 40 రోజుల పాటు దీక్ష వహించి 41వ రోజున కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా పూర్తి చేసేవారు. రామాయణ, మహాభారతాది పురా ణాల్లో కూడా మనకి ఈ విషయమే కనబడుతుంది. నేడు కొందరు ఆచరిస్తున్న దీక్షల వెనుక ఉన్న అంతరార్థం కూడా ఇదే. నాలుగు ఋతువుల్లో, నాలుగు కాలాలపాటు, నాలుగు దశల్లో ధర్మం కొనసాగుతూ వుంటుంది కనుకనే, ధర్మానికి నాలుగు పాదాలుగా అభివర్ణించారు. అంతేకాని, ధర్మం చతుష్పాద జంతువు మాత్రం కాదు.

**ధర్మమే మనలను కాపాడుతుంది:**

ధర్మో రక్షతి రక్షితః అన్న ఆర్యోక్తిలో ఎంతో సత్యం ఉంది. ధర్మాన్ని మనం అనుసరిస్తూ, దానిని రక్షణ చేస్తున్నంత వరకూ ఆ ధర్మమే మనల్ని అన్ని వేళలా సంరక్షిస్తూ వుంటుంది. ధర్మపరుడైన ధర్మరాజు ఎన్ని అడ్డంకులు వచ్చినా తన ధర్మాన్ని తాను ఆచరిస్తూ ఉండటం వల్లనే, సాక్షాత్ మహావిష్ణువు శ్రీకృష్ణుడై భారత యుద్ధంలో ఆయన పక్షాన నిలబడి విజయాన్ని కట్టబెట్టాడు. ఎన్నో సందర్భాలలో ఆదుకున్నాడు. దైవం మానుష రూపేణ అని కూడా శాస్త్ర వచనం. మనం కష్టాలో ఉన్నా ధర్మబద్ధంగా ఉండి, ఆ భగవంతుని శరణు కోరితే, తక్షణ సహాయాన్ని ఏదో ఒక రూపంలో తప్పకుండా అందిస్తాడు. అందుకు దుష్టాంతాలు మనకి నిజ జీవితంలో ఎన్నో జరిగే ఉంటాయి. అసలు శ్రేయస్సుని కోరే ప్రతి వ్యక్తీ ధర్మాన్ని ఆచరించాలం టాడు గీతాచార్యుడు. శాస్త్రా ల్లో ధర్మం గురించి వివరిం చ బడింది. ఆధ్యాత్మిక శాస్త్ర పరిజ్ఞానాన్ని పెంపొందించు కుంటే, ధర్మాన్ని ఆచరిం చడం మరింత సులువ వుతుంది.

సమగ్ర ధర్మాన్ని పాటించడం వీలులేనపుడు కనీస ధర్మాన్నైనా ఆచరించాలి. పూర్తిగా ధర్మాన్ని విస్మరించడం మంచిది కాదంటారు విజ్ఞులు, కులధర్మం, వృత్తిధర్మం, మనోధర్మం, క్రియాధర్మం, సామాజిక ధర్మం మొదలైనవన్నీ ఆచరణ యోగ్యమైన ధర్మాలే. ఇదే విషయం భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్మ స్వల్పప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్ అంటాడు. ధర్మం కొంచెం ఆచరించినా అది మహాభయం నుంచి కాపాడుతుంది. అదే విధంగా భగవంతుని ఆరాధిం చడంలో కూడా భగవంతుడు సూక్ష్మ ధర్మాన్ని వివరిం చాడు. ఆరాధించడంలో ఆడంబరంకంటే భక్తి ప్రధానం. శక్తి కొలది అంటే పత్రం, పుష్పం, ఫలం, తోయం (నీరు) పరిపూర్ణ భక్తితో సమర్పించినా స్వీకరిస్తానని అన్నాడు. అదీకాక ఎవరికి నిర్దేశించిన ధర్మాన్ని వారు పాటించడం ఉత్తమం. ఉదా హరణకి 7వ తరగతి పరీక్ష రాయవలసిన విద్యార్థి 10 తరగతి పరీక్ష రాస్తే మార్కులు పడవు. ఆ పరీక్షలో ఉత్తీర్ణుడు కాడు. అతని పరీక్షని అతనే రాయాలి. అందుకే పరధర్మాన్ని పాటిద్దామనుకుంటే చిక్కులు తప్పవు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# మదనపల్లెలో అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభం



మదనపల్లె : విద్యార్థులు చిన్నప్పటి నుంచే శాస్త్రీయ పరిశోధనపై ఆసక్తిని పెంచుకోవాలని మదనపల్లె ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి అన్నారు. ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా.. శ్రీహరికోట సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రం, మదనపల్లె బీటీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలో వారోత్సవాలు ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారతదేశం శాస్త్ర, సాంకేతిక రంగంలో ముందుకెళ్తోందని, ఇందుకు నిదర్శనం ఇప్పటి వరకు భారతదేశం అంతరిక్షంలోకి పంపిన రాకేట్లేనని అన్నారు. మరో ముఖ్యఅతిథులు, కిసాన్‌మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడు చల్లపల్లె నరసింహారెడ్డి, బీటీ కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్‌చౌదరి మాట్లాడుతూ.. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. ప్రస్తుతం భారతదేశంలో 5 పైసలు, 10 పైసలకే ఫోన్‌చేసి అవతల వ్యక్తులతో మాట్లాడటం జరుగుతోందని, దీనికి కారణం అంతరిక్ష కేంద్రంలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలేనని, వారు పంపిన శాటిలైట్లేనని వారు అన్నారు.

షార్ డిప్యూటీ డైరెక్టర్ సెల్వరాజ్ మాట్లాడుతూ.. 1962లో జవహర్‌లాల్ నెహ్రూ శ్రీహరికోట అంతరిక్ష కేంద్రాన్ని జాతికి అంకితం చేశారన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు షార్ నుంచి ఎన్నో ప్రయోగాలు చేసి విజయం సాధించామన్నారు. కార్యక్రమంలో ఎస్‌పీఆర్‌ఓబీ డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ టి.వి.రమణారెడ్డి, షార్ అధికారులు సీబీఎస్‌రెడ్డిలతో పాటు బీటీ కళాశాల ప్రిన్సిపల్స్ జైపాల్, మల్లికార్జునరావు, వివిధ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని ఎదగాలి

## వాల్మీకి జయంతి వేడుకల్లో కలెక్టర్ ప్రద్యుమ్న



చిత్తూరు : కులమతాలకు అతీతంగా మహనీయులను ప్రతి ఒక్కరూ ఆరాధించాలని, వారి స్ఫూర్తిని ఆలోచనల్లో కాకుండా ఆచరణలో చూపినప్పుడే లక్ష్య సాధన సులభతరమవుతుందని జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న అన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన వాల్మీకి జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. రామాయణాన్ని రచించిన వాల్మీకి లాంటి గొప్ప వ్యక్తి మన దేశంలో పుట్టడం గర్వకారణమన్నారు. రామాయణ, మహా భారతాలను నేటి తరం పిల్లలకు వివరించడం ద్వారా భారత సంస్కృతి సంప్రదాయాలను, ఔన్నత్యాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. వాల్మీకి 24 వేల శ్లోకాలతో రామాయణ మహా కావ్యాన్ని రచించి మనకు అందించారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ఒక గంట సమయం అదనంగా చదవాలని, ఉద్యోగులు ఒక గంట అదనంగా పని చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. శత్రువు నుంచైనా మంచి లక్షణాలను నేర్చుకోవాలనే మంచి ఆలోచనతో ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల ద్వారా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటిని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో 19 వేల స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేశామని, వీటిని క్షేత్ర స్థాయిలో అమలు చేసి నిరుద్యోగులకు ఉపాధి దొరికే దిశగా సంక్షేమ శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం పలువురు బీసీ సంఘం నాయకులు వాల్మీకులను ఎస్టీల్లో చేర్చాలని కోరగా, స్పందించిన జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న అది ప్రభుత్వం నిర్ణయించాల్సిన అంశమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో నగర మేయర్ కఠారి హేమలత, బీసీ సంక్షేమ శాఖ డీడీ శ్రీధర్‌రెడ్డి, భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జల్లి మధుసూదన్, వాల్మీకి ఉద్యోగ సంఘం నాయకులు గురుమూర్తి, ఇతర బీసీ సంఘం నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డిసెంబర్‌లో పట్టాలు పంపిణీ చేస్తాం

అనపర్తి: అర్హులైన లబ్ధిదారులకు డిసెంబర్‌లో ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని అనపర్తి ఎమ్మెల్యే నల్లమెల్లి రామకృష్ణారెడ్డి చెప్పారు. శుక్రవారం అనపర్తి గ్రామం మార్కేండేయపురంలో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానికల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల స్థలాలు కావాలని ప్రజలు కోరగా, డిసెంబర్‌లో పట్టాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే పెన్షన్లు, ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు, రేషన్ కార్డుల వంటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యలన్నింటినీ ట్యాబ్‌లు, దస్త్రాల్లో దగ్గరుండి నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దొరబాబు, ఎంపీపీ ఉమామహేశ్వరి, అన్నవరం దేవస్థానం సభ్యుడు సత్తిదేవ దానరెడ్డి, సీహెచ్‌సీ ఛైర్మన్ దత్తుడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్‌కు కేంబ్రిడ్జి వర్సిటీ పురస్కారం

వడ్లమూడి : ఇంగ్లాండ్‌లోని కేంబ్రిడ్జి యూనివర్సిటీ విజ్ఞాన్ విశ్వవిద్యాలయానికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పురస్కారాన్ని అందించినట్లు విజ్ఞాన్ ఉపకులపతి డాక్టర్ ఎంవైఎస్ ప్రసాద్ వెల్లడించారు.పెట్, బెక్ సర్టిఫికేషన్ కోర్సుల ద్వారా తమ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి ఆంగ్లబాష ప్రావీణ్యాన్ని సంపాదిస్తున్నారని పేర్కొన్నారు. కేంబ్రిడ్జి యూనివర్సిటీ నిర్వహిస్తున్న సర్టిఫికేషన్ కోర్సులకు పెద్దసంఖ్యలో హాజరవుతూ నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తున్న నేపథ్యంలో ఈ పురస్కారాన్ని అందజేశారని తెలిపారు. బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ భరత్‌జోషి కేంబ్రిడ్జి యూనివర్సిటీ ఇంగ్లిష్ లెర్నింగ్ అసెస్‌మెంట్ విభాగం డైరెక్టర్ జియోఫ్ స్టెడ్ చేతుల మీదుగా తమ విద్యాసంస్థ ఆంగ్ల ఉపాధ్యాయుడు జి.నాగేశ్వరరావు పురస్కారాన్ని అందుకున్నారని చెప్పారు. విజ్ఞాన్ విద్యాసంస్థల అధ్యక్షుడు డాక్టర్ లావు రత్తయ్య, ఉపాధ్యక్షుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, రిజిస్ట్రార్ డాక్టర్ రఘునాథన్, ఆయా విభాగాల అధిపతులు అభినందించినట్లు చెప్పారు.

# చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

కాకినాడ : చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ గురువారం కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.జితేంద్రకు జిల్లా బీసీ సంక్షేమ సంఘ నేతలు వినతి పత్రం సమర్పించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు కేశవరావు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలెక్టర్లకు వినతి పత్రం సమర్పించారు. దీనిలో భాగంగా సంఘం జిల్లా అధ్యక్షుడు పంపన రామకృష్ణ ఆధ్వర్యంలో డీఆర్వోకు వినతి పత్రం అందజేశారు. అసెంబ్లీ, పార్లమెంటులో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. రాష్ట్రంలో చేపట్టిన స్మార్ట్ పల్స్ సర్వేలో కులాల వారీగా లెక్కలు సేకరించారని, వాటిని బహిర్గతం చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలకు మాదిరిగానే బీసీలకు అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీల్లో బాగా వెనుకబడిన కులాల వారికి ఆంగ్లో ఇండియన్ తరహా కోటాలో ఎమ్మెల్యేలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపర్తి సూర్యచంద్రరావు, ఉపాధ్యక్షుడు వాసంశెట్టి నారాయణరావు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు రెడ్డి సురేశ్, కుండల సాయికుమార్, పాపారావు, అనసూరి ప్రభాకర్ పాల్గొన్నారు.

## వేడుకగా నందమ్మ ఆహ్వాన సంబరం

ఇచ్ఛాపురం : ఒకవైపు నుంచి గౌరమ్మ.. మరోవైపు నుంచి నందినెక్కిన శివయ్య గ్రామానికి చేరుకోవడంతోనే బెల్లుపడ గ్రామం పులకించింది. గౌరమ్మ ఉత్సవాలలో భాగంగా రాత్రి పది గంటలకు గ్రామస్థులు మేళతాళాలతో పంట భూములకు చేరి, పూజలకు పనికివచ్చే వరి దుబ్బులను గుర్తించి, వాటికి పూజలు చేశారు. వాటిని తలపై ధరించిన కన్నెపిల్లలు గ్రామానికి తీసుకొచ్చారు. నందిని అలంకరించి, పూజలు చేశారు. ఇది గ్రామానికి రెండో వైపున జరిగింది. అర్థరాత్రి సమయానికి ముందే గౌరమ్మతో కలిసి నందినెక్కిన శివయ్య గ్రామానికి చేరుకున్నాడు. ఈ ఘటాలను ముఖ్యవీధుల మీదుగా ప్రధాన వీధిలోని నందెన్న పీఠానికి చేర్చడంతో తొలిరోజు ఆహ్వానయాత్ర పూర్తయింది. ఇది బెల్లుపడలో జరగగా, మిగిలిన ప్రాంతాలలోనూ ఇలాంటి సంప్రదాయాలతోనే పూజాధికాలను నిర్వహిస్తారు. ఈ పౌర్ణమి నాడు శివయ్య, గౌరమ్మ పాచికలాడారని భక్తుల విశ్వాసం. అందుకే రాత్రి నుంచి తెల్లవారే వరకు ఆటపాటలు, భజనలతో గ్రామస్థులంతా కాలక్షేపం చేస్తారు.

# భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

## ఎన్టీఆర్ జలాశయాన్ని పరిశీలించిన పాలనాధికారి



పెనుమూరు : జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న అధికారులను ఆదేశించారు. ఆయన ఎన్టీఆర్ జలాశయాన్ని పరిశీలించారు. ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు జలాశయంలోకి నీరు చేరింది. విషయం తెలుసుకున్న ఆయన జలాశయం వద్దకు చేరుకుని నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలాశయంలోకి నీరు ఏయే ప్రాంతాల నుంచి చేరుతుందని అధికారులను అడిగారు. ఇందుకు నీటిపారుదల శాఖ ఈఈ కృష్ణమూర్తి తవణంపల్లె, ఐరాల, పూతలపట్టు, పాకాల మండలాల్లో కురిసిన వర్షాలకు జలాశయంలోకి నీరు చేరుతుందని తెలిపారు. పూర్తి సామర్థ్యం 109.8 ఎంసీఎఫ్‌టీలు అని.. ప్రస్తుతం 60 ఎంసీఎఫ్‌టీల నీరు చేరిందని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఎగువ ప్రాంతాల నుంచి వరదనీరు ఇలాగే వస్తే రాత్రికి కాని, శుక్రవారం ఉదయం కాని గేట్లు ఎత్తాల్సి వస్తుందని అధికారులు పాలనాధికారికి తెలిపారు. వరదలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూసుకోవాలని సూచించారు. చిత్తూరు నీవానది పక్కన ఉన్న ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖకు రూ.500 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జేసీ గిరీషా, చిత్తూరు మేయర్ కఠారి హేమలత, ఆర్డీవో కోదండరామిరెడ్డి, తహసీల్దారు రవి, నీటిపారుదల శాఖ ఏఈ జయచంద్రనాయుడు, వీఆర్వో హేమశంకర్, తెదేపా నాయకులు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి జీవితం.. యువతకు ఆదర్శం



శ్రీకాకుళం : మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ, ప్రధానంగా ప్రస్తుత యువతకు ఆదర్శంగా నిలుస్తుందనడంలో సందేహం లేదని జిల్లా పరిషత్ అధ్యక్షురాలు చౌదరి ధనలక్ష్మి పేర్కొన్నారు. జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శ్రీకాకుళం నగరంలోని బాపూజీ కళామందిర్‌లో నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దారిదోపిడీ చేసుకునే ఒక బోయవాడు మహర్షిగా మారిన వైనం, ఇప్పటికీ హిందువుల ఆరాధ్యదైవం శ్రీరామచంద్రుని జీవితాన్ని రామాయణంగా రూపొంది సమాజానికి అందించిన మహనీయుడు మహర్షి వాల్మీకి అని చెప్పారు. కలెక్టర్ కె.ధనంజయరెడ్డి మాట్లాడుతూ వాల్మీకి జీవితాన్ని ప్రతిఒక్కరూ తమకు అన్వయించుకుని, చెడును వదిలి సన్మార్గంలో ముందుకు సాగేందుకు ప్రయత్నించాలని కోరారు. నగరంలోని 80 అడుగుల రోడ్డులో బీసీ సంక్షేమ భవనాన్ని నిర్మించి, అక్కడ మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని నెలకొల్పనున్నట్లు ఆయన వెల్లడించారు. శాసనసభ్యురాలు గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ మనిషి తప్పు చేయ డం సహజమని, దానిని సరిదిద్దుకుని మంచి మార్గంలో నడవడమే గొప్ప కార్యమని చెప్పారు. అంతకుముందు వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తిమ్మరాజు నీరజా బృందం నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారిణి కె.శ్రీదేవి, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి పి.జె.ఎస్. ఎన్.పట్నాయిక్, బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు సురంగి మోహనరావు, కె.రమణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో ఎంఈవోలదే కీలక పాత్ర

## నవంబరు నుంచి ఈ-హాజరుతో జీతాలు

### పాఠశాల విద్యా కమిషనర్ సంధ్యారాణి





చిత్తూరు : విద్యా ప్రమాణాలు పెంపొందించడంలో మండల విద్యాధికారుల పాత్ర కీలకమని పాఠశాల విద్యా కమిషనర్ సంధ్యారాణి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ సమావేశ మందిరంలో మండల విద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పాఠశాల విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు, ఈ-హాజరు, బయోమెట్రిక్, ఐరిస్ విధానంలో ఎదురవుతున్న సమస్యలపై చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాఠశాల విద్యా ప్రమాణాలు మెరుగుపర్చడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి బోధనలో నాణ్యతా ప్రమాణాలు పెంచాల్సిన బాధ్యత ఎంఈవోలదేనని స్పష్టం చేశారు. జిల్లాలోని 388 ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ బోధన జరుగుతోంది. రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉంది. బోధన రోజువారీగా గంటల పరంగా పరిశీలిస్తే ఐదో స్థానంలో ఉండడం మంచిది కాదని ఆమె పేర్కొన్నారు.

ప్రజాధికారిత సర్వే ప్రకారం రాష్ట్రంలో 8.86లక్షల మంది పిల్లలు యూసీడీఎస్‌లో నమోదు కాలేదని, జిల్లాలో ఆ సంఖ్య 67 వేల వరకు ఉందని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో పంపిణీ చేసే కోడిగుడ్లలో నాణ్యత తప్పనిసరిగా పాటించాల న్నారు. గుడ్లను ప్రతి సోమ, మంగళవారాల్లో సరఫరా చేయాలని ఏజెన్సీలను ఆదేశించారు. పాఠశాలల్లో 3.27 లక్షల మంది పిల్లలకు 3.09 లక్షల మంది మాత్రమే మధ్యాహ్న భోజనం చేస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయని, మిగిలిన విద్యార్థుల పరిస్థితి ఏంటని సంధ్యా రాణి అధికారులను ప్రశ్నించారు. 43 మండ లాల్లోని 91 పాఠశాలల్లో ఈ-హాజరు నమోదు చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ-హాజరులో జిల్లా నాలుగో స్థానంలో ఉందని, అగ్రస్థానంలో ఉండేలా అధికారులు కృషి చేయాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద పాఠశాలలకు ప్రహరీ, వంట గదులు, మైదానాలకు రూ.25 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.

# దేశాభివృద్ధిలో అంతరిక్ష పరిశోధనలది ప్రధాన పాత్ర

## శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం




రాజమహేంద్రవరం : అంతరిక్ష పరిశోధనలతో మన దేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అగ్ర రాజ్యాలతో సమానంగా అభివృద్ధి సాధిస్తోందని వక్తలు పేర్కొన్నారు. మానవాళి అభివృద్ధికి, జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకునేందుకు అంతరిక్ష ప్రయోగాలు ఎంతగానో దోహదం చేస్తున్నాయన్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఆధ్వర్యంలో రెండు రోజులపాటు అంతరిక్ష కార్యకలాపాలపై నిర్వహించే ప్రదర్శన ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసన మండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యాలయాల్లోనే నిర్దేశితం అవుతుందన్నారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహన, ఆసక్తి పెంచడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. దేశాభివృద్ధిలో అంతరిక్ష పరిశోధనలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఇస్రో ద్వారా 62 రాకెట్లు, 209 శాటిలైట్ ప్రయోగాలు జరిగాయన్నారు. ఇస్రో చేస్తున్న కృషి వల్ల అంతరిక్ష ప్రయోగాల్లో ప్రపంచ దేశాలకు భారత్ కేంద్ర బిందువుగా నిలుస్తోందన్నారు. విద్యార్థులు పరిశోధన రంగంపట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. రాజమహేంద్రవరం నగర ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన ఆర్ట్స్ కళాశాలలో ఇటువంటి కార్యక్రమం ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. అంతరిక్ష పరిశోధనలో భారత్‌కు ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు ఇతర అభివృద్ధి చెందిన దేశాల కంటే తక్కువ ఖర్చుతో అంతరిక్ష ప్రయోగాలు చేస్తున్నామన్నారు. విద్యార్థులు ఏ రంగంలో అయినా పరిశోధన దృక్పథం పెంచుకుని మానవాళికి ఉపయోగపడాలని పిలుపునిచ్చారు. నగర మేయర్ పంతం రజనీ శేషసాయి మాట్లాడుతూ ప్రస్తుత శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధికి పరిశోధనలే కారణమన్నారు. అంతరిక్ష వారోత్సవాలను ఏటా రాజమహేంద్రవరంలో నిర్వహించాలని కోరారు. ఇస్రో జనరల్ మేనేజర్ ఎం.నాగసత్యనారాయణ మాట్లాడుతూ అంరిక్ష పరిశోధనల ఫలితంగా దేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. విద్య, వైద్య, సమాచార రంగాల్లో ప్రపంచ దేశాలతో సమానంగా అభివృద్ధి సాధిస్తున్నామన్నారు. అలాగే భూకంపాలు, సునామీలు, తుఫాన్లు వంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడంలో కూడా పరిశోధనలు కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అంతరిక్ష పరిశోధనల పట్ల విద్యార్థులు, ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఏటా అంతరిక్ష వారోత్సవాలను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. గత ఏడాది మూడు రాష్ట్రాల్లో 15 ప్రాంతాల్లో వారోత్సవాలు నిర్వహించగా ఈ ఏడాది 5 రాష్ట్రాల్లో 22 కేంద్రాల్లో ఏర్పాటుచేశామన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులకు రాకెట్ నమూనాల మెమెంటోలు అందజేశారు.

అనంతరం వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన ప్రదర్శనను రెడ్డి సుబ్రహ్మణ్యం సందర్శించారు. కాగా సాయంత్రం కళాశాల నుంచి నందం గనిరాజు కూడలి వరకు విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.డేవిడ్‌కుమార్, కార్యక్రమ నిర్వహణ కమిటీ ఛైర్మన్ జి.సూర్యనారాయణ, వివిధ విద్యా సంస్థల ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# మీనాల్లాంటి 'కన్నుల' సంరక్షణ ఎలా..?



**వం**టగదిలో పనిలో ఉన్నప్పుడో లేదా ఇంటి పనుల్లో నిమగ్నమై ఉన్నప్పుడో కంట్లో నలుసు పడితే.. చేత్తో నలపటంకానీ, రుద్దటంకానీ చేయవద్దు. అలా చేస్తే చేతికి ఉండే మట్టి, ధూళికణాలు, సూక్ష్మక్రిములు కంట్లో చేరి అలెర్జీ, ఇన్‌ఫెక్షన్లను కలిగించే ప్రమాదం ఉంటుంది. కంట్లో నలకపడితే వెంటనే చేతులను శుభ్రం చేసుకుని చేతివేళ్లతో నీటిని కళ్లపై చిలకరించి మెత్తని, శుభ్రమైన గుడ్డతో కళ్లు తుడిస్తే సరిపోతుంది. కళ్లను రోజుకు వీలైనంత వరకు రెండుసార్లుకంటే ఎక్కువ కడుగకూడదు. కంటికి సరిపడా నిద్ర, విశ్రాంతి ఇవ్వడం చాలా అవసరం. కంటి అందాన్ని పెంచేందుకు వాడే వస్తువులు సాధ్యమైనంతవరకు కంపెనీ ఉత్పత్తులనే వాడాలి. కాటుక దిద్దిన కళ్లచూపు చాలా శృంగార భరితంగా ఉంటుంది. అయితే కాటుక పెట్టుకునేటప్పుడు చేతివేళ్లు శుభ్రంగా లేకపోతే క్రిములు కంట్లోకి ప్రవేశించి లోపలి భాగాలు దెబ్బతినే ప్రమాదముంది. అందువల్ల చేతులు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి.

కనురెప్పల వెంట్రులకు నలుపు రంగుతో సింగారిస్తే కళ్లు పెద్దవిగా చాలా అందంగా ఉంటుంది. కళ్లకు మంచి షేప్ రావడంకోసం ఐ లైనర్‌ను వాడతారు. దీన్ని వాడేటప్పుడు కంట్లో చిన్న చుక్క కూడా పడకుండా ఉండేలా జాగ్రత్తపడాలి. కంటి మేకప్ అవసరం తీరిన తర్వాత తొలగించేటప్పుడు జాగ్రత్తగా ఉండకపోతే కళ్లకు ప్రమాదం జరగవచ్చు. కొంతమంది మేకప్ తొలగించేందుకు దూదిని నీటిలో ముంచి శుభ్రం చేస్తుంటారు. ఇది సరైన పద్ధతికాదు. మేకప్‌ను తొలగించేందుకు తయారైన ప్రత్యేకమైన ఆయిల్‌ను మాత్రమే ఉపయోగించాలి లేదా బేబీ ఆయిల్ వాడాలి.

# అందాన్ని మెరుగుపరిచే సహజ సౌందర్య పోషకాలు !








స్త్రీకి అందం... ప్రకృతి నుంచి ప్రేయసి వరకు అన్నింటికీ ఇచ్చే కొలమానం. అందానికి ఉన్న ఆకర్షణ, ఆదరణ నేటి ఆధునిక యుగంలో ఇంతా అంతా కాదు. అందులోనూ స్త్రీ అందం ప్రాధాన్యత మరీ ఎక్కువ. ప్రకృతితో పోటీ పడే స్త్రీ అందానికి ఆధునిక మెరుగులు దిద్దితే ఎలా ఉంటుంది? ఊహించుకుంటేనే చాలా అందంగా ఉందికదూ! అలాంటి ఆధునిక మెరుగులు దిద్దేందుకు అవతరించినవేబ్యూటీ'పార్లర్‌లు. ఒకప్పుడు మెట్రో సిటీలకే పరిమితమైన ఈ బ్యూటీపార్లర్‌లు, ఇప్పుడు చిన్న చిన్న పట్టణాలకు కూడా విస్తరించాయి. దాంతో యూత్ లో ఎక్కడలేని క్రేజ్ ఏర్పడి బ్యూటీపార్లలకు ఎక్కువ మొత్తంలో వెచ్చిస్తున్నారు. అలాగే వివిధ రకాలైన వ్యాపార ప్రకటనలను చూసి ప్రభావితమవుతునారు . ఈ కృత్రిమ రసాయన ఉత్పత్తుల వాడకం వల్ల అందచందాలు వస్తాయో లేదో కాని కొన్ని చర్మ సమస్యలు తలెత్తుతున్నాయి. సహజంగా సౌందర్యాన్ని సంరక్షించుకోవడం , ప్రస్తుత యాంత్రిక జీవితంలో కష్టమే అయిపొయింది. అయినా, మన ఇంట్లో ఉండే సహజ సౌందర్య సాధనాలే , మార్కెట్ లో దొరికే ఖరీదైన ఉత్పత్తుల కన్నా మెరుగైన సౌందర్యం మనకు అందిస్తాయి అనేది , సౌందర్య నిపుణులు కూడా చెబుతూ వస్తున్న విషయం. మరి ఈ విషయాన్ని కనుక ఆచరణలో పెట్టదలిస్తే , కొన్ని సహజ సౌందర్య చిట్కాలు మీకోసం;

**ఆల్‌మండ్ నూనె:** పొడిగా ఉన్న చర్మం గలవారు వాడితే మృదువుగా వుంటుంది. ఈ ఆయిల్ మొటిమలకు, మచ్చలకు సంజీవిలా పనిచేస్తుంది. ఆల్‌మండ్ పైభాగాన్ని బాగా దంచి కొద్దిగా నీరు కలిపి రోజూ ముఖానికి రాసుకుంటే నిగ నిగలాడిపోతారు.

**ఆపిల్:** ఆపిల్‌లో సౌందర్య రహస్యం కూడా దాగివుంది. ఇది చర్మం పగుళ్లకు, చర్మంపై మంటలు, దురదలు లాంటి ఇబ్బందులు వున్నవారు ఈ గ్రీన్ ఆపిల్స్ జ్యూస్ రాస్తే సేద తీరుతారు. ముందు ముందు ఆ సమస్య దూరమౌతుంది.

**ఆప్రికార్ట్స్:** సూర్యరశ్మి వల్ల ముఖం నల్లబడినా, దురదలున్నా ఫ్రెష్‌గా వున్న ఆప్రికార్ట్స్ జ్యూస్‌ను రాయండి.


**శెనగపిండి:** మొటిమలున్నవారు, చర్మ సంబంధిత ఎలర్జీ గలవారు పెరుగుతో కలిపి పేస్ట్‌లా చేసుకోండి. పేస్ట్ చేసిన దాన్ని సమస్య వున్న చోట రాయండి. మంచి ఛాయ కోసం వాడేవారు నీటితో లేదా గ్లిజరిన్‌తో కలిపి రాసుకోండి.

**దోసకాయ:** ముఖంపై బొబ్బలు, దద్దుర్లు, పొక్కులకు దోసకాయ మహామందు. జ్యూస్ చేసి మృదువుగా రాసుకోండి. అంతకన్నా మృదువుగా మీ చర్మం మారుతుంది. ఇంకా బెటర్‌మెంట్ కోసం క్యారెట్, లెటూస్, అల్ఫా జ్యూస్‌లతో కూడా కలిపి వాడుకోవచ్చు.

**మునగకాయలు:** మునగ కాయ గింజలతో, ఆకులతో నిమ్మరం కలిపి పేస్ట్‌లా చేసి నల్లటి మచ్చలు, మొటిమలకు రాయటం ద్వారా చక్కటి గుణం వుంటుంది.

**మెంతులు:** మెంతి ఆకులని, నీటిని కలిపి పేస్ట్‌లా చేయండి. దాన్ని రాత్రిపూట రాసుకొని, తిరిగి ఉదయం పూట వెచ్చటి నీటితో శుభ్రం చేసుకోండి. ముఖంపై ముడుతలు తగ్గుతాయి. పొడిచర్మం మృదువుగా తయారవుతుంది. మెంతిగింజలను నీటిలో బాగా వుడకబెట్టి ఆపై పేస్ట్‌లా చేసి ముఖానికి పట్టించడం ద్వారా చక్కటి సౌందర్య ఫలితం కనిపిస్తుంది.

# మానసిక ఒత్తిడితో తలనొప్పి



ప్రస్తుత తరుణంలో క్షణం తీరిక లేని జీవనం, నిత్యం పరుగులు, సమయాను కూలంగా నిద్ర, ఆహారంలేక... నిలకడలేని ఆలోచనల తో యంత్రాలతో పరిగెడుతూ... తీవ్ర మానసిక ఒత్తిడికి గురై మానవుడు వ్యాధుల బారిన పడుతున్నాడు. ఇలాంటి ఒత్తిడి వలన వచ్చే వ్యాధుల్లో ముఖ్యమైనది తలనొప్పి. నేడు తలనొప్పితో ఎక్కువగా బాధపడుతున్న వాజురిలో అధికం స్త్రీలే. దీనికి గల కారణం అంతర్గత మానసిక ఒత్తిడితో పాటు అధిక పని భారం. తలనొప్పి వలన ఏ పని సరిగా చేయలేక అంతర్గతంగా మథనపడి మానసిక వ్యాధులకు సైతం గురవుతున్నారు.

**లక్షణాలు**

తలనొప్పి ఎక్కువగా ఉన్నప్పుడు చిరాకు, కోపం ఎక్కువగా ఉండి ఏపని చేయడం కుదరదు. దీంతో పాటుగా వాంతికి వచ్చినట్లుగా అనిపించడం, శబ్దాలు భరించలేకపోవడం, వెలుతురును సరిగా చూడలేకపోవ డం, కళ్లకు చీకటి వచ్చినట్లుగా అనిపించడం వంటి లక్షణాలతో బాధపడుతుంటారు.

కొందరిలో తలనొప్పి ఒకే వైపునకు వచ్చి వేధిస్తుంది. ఇలాంటి తలనొప్పిని పార్శ్వపు నొప్పి (మైగ్రేన్) అంటారు. ఈ నొప్పి తీవ్రత క్రమంగా పెరిగి క్రమంగా తగ్గుతుంది. నొప్పి భరించలేకుండా ఉండి తల దిమ్ముగా ఉంటుంది.

**కారణాలు**


అధిక మానసిక ఒత్తిడి వలన మెదడులో కొన్ని రసాయనిక మార్పులు జరిగి తలనొప్పి వస్తుంది.

# వెంట్రుకలు ఎందుకు తెల్లబడతాయి?

**అ**మ్మానాన్నల జుట్టూ, మన జుట్టూ నల్లగా, ఒత్తుగా, నిగనిగలాడుతూ ఉంటాయి. కాని నాయనమ్మ, అమ్మమ్మలు, తాతయ్యల జుట్టు మాత్రం తెల్లగా మెరిసి పోతూ ఉంటుంది. పిల్లలకు మాత్రం నల్లగా ఉండి, ముసలివాళ్లకు మాత్రం జుట్టు తెల్లగా ఉండేందుకు కారణమేంటో తెలుసా. మన వెంట్రుకలు నల్లగా, ఆకర్షణీయంగా కనిపించేందుకు ఆయా వ్యక్తుల శరీరంలోని మెలనోసైట్ల కణాలు సహాయం చేస్తుంటాయి. వయసు పెరిగేకొద్దీ ఈ కణాల పని సామర్థ్యం తగ్గుతూ వస్తుంది. తద్వారా ఫోలికల్స్ నుండి బయటికి వచ్చే వెంట్రుకలకు తక్కువ మోతాదులో సంబంధించిన రసాయనాన్ని అందజేస్తుంది. కాబట్టి వెంట్రుకలు నల్లగా కాకుండా గోధుమరంగులో వస్తాయి. క్రమేణా మెలనోసైట్ల పని పూర్తిగా తగ్గిపోతుంది. ఇలాంటి సందర్భాల్లో వెంట్రుకలు వాటి సహజసిద్ధమైన ప్రొటీన్ రంగులకి అంటే తెలుపు రంగులకి వస్తాయి.


## నీళ్లు సరిగ్గా తాగడం లేదని

# తెలిపే డేంజర్ సంకేతాలివే..



నీళ్లు తాగుతున్నారా ? అంటే బాగా తాగున్నాను అన్న సమాధానమే చాలా మంది చెబుతారు. కానీ.. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒక బాటిల్ లేదా ఒక లీటర్ కూడా నీళ్లు తాగి ఉండరు. ఇది ఒకరు, ఇద్దరి సమస్య కాదు. చాలా మంది నీళ్లు తాగాలంటే చాలా బద్ధకంగా ఫీలవుతారు. అలాగే నీళ్ల తాగడం అంటే.. ఏదో మెడిసిన్ తాగినట్టు ఫీలవుతుంటారు. కానీ.. నీళ్లు తాగడం చాలా అవసరం. ఎందుకంటే.. మనుషుల శరీరం మూడోవంతు నీటితోనే నిర్మాణమై ఉంటుంది. కాబట్టి నీళ్లు సరిగా అందకపోతే.. శరీరంలో అనేక సమస్యలు ఎదురవుతాయి. 10 రోజుల్లో ఎఫెక్టివ్ గా బరువు తగ్గించే వాటర్ డైట్ శరీరంలోని ప్రతి భాగం, ప్రతి చిన్న అవయవం, టిష్యూ, కణం అన్నీ కూడా నీటిపై ఆధారపడి ఉంటాయి. శరీరానికి సరిపడా నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఫ్లూయిడ్స్ స్థాయి బ్యాలెన్స్‌ గా ఉంటుంది. బాడీ టెంపరేచర్ రెగ్యులేట్ అవుతుంది. మలినాలు బయటకు వెళ్లడానికి సహాయపడుతుంది. జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. అంతే చర్మం ప్రకాశవంతంగా కనిపించడానికి కూడా నీళ్లు తాగడం తప్పనిసరి. రైస్ వాట్‌తో మైండ్ బ్లోయింగ్ బెన్ఫిట్స్ అయితే శరీరానికి కావాల్సిన స్థాయిలో నీళ్లు అందకపోతే.. శరీరంలో అనేక మార్పులు కనిపిస్తాయి.

# గుండె కవాటాల్లో సమస్యలకు



గుండె నిర్మాణంలో అనేక సున్నిత నాళాలుంటాయి. వీటిలో రక్తాన్ని సక్రమ దశలో సరఫరా చేయడా నికి వాల్వుల పాత్ర ముఖ్యమైంది. ఈ కవాటాలలో ఏర్ప డిన కొన్ని అవాంతరాల వల్ల గుండె పనితీరు దెబ్బ తింటుంది. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన చికిత్సా విధానాల ద్వారా, ఈ సమస్యలను తగ్గించవచ్చని చెబుతున్నారు వైద్యులు. గుండెలో నాలుగు కవాటాలుంటాయి. అవి ట్రైకస్పిడ్, పల్మనరీ, మైట్రల్, ఆయోర్టిక్. ఆ నాలుగు వాల్వుల్లోనూ ప్రధానంగా రెండు రకాల సమస్యలు రావచ్చు. వాల్వ్ సన్నబడటం, లీక్ కావడం.

**కారణాలు:**

కవాటాల్లో సమస్యలు రావడానికి పలు కారణాలున్నాయి. వీటిలో వాల్వ్‌లో కొన్ని ఇన్ఫెక్షన్స్, రుమాటిక్ హార్ట్ డిసీజెస్‌ను ప్రధానంగా చెప్పుకోవచ్చు. మరికొందరిలో ఇవి పుట్టుకతోనే రావచ్చు.

**లక్షణాలు:**

గుండెలో సమస్యల వల్ల ఆయాసం, పొడి దగ్గు, పడుకుంటే ఆయాసం వల్ల నిద్రనుంచి లేవాల్సి రావడం, గుండె దడ, బలహీనంగా అయిపోవడం, ఒక్కో సారి గుండెనొప్పి కూడా రావచ్చు. ఈ సాధారణ లక్ష ణాలతో పాటు కొందరిలో సమస్య వచ్చిన వాల్వ్‌ను బట్టి నిర్దిష్టంగానూ కొన్ని లక్షణాలు కనిపించవచ్చు. ట్రైకస్పిడ్ వాల్వ్ లీక్ కావడం వల్ల కాళ్లలో వాపు కనిపిస్తుంది. మెట్ర ల్ వాల్వ్ సన్నవైతే రక్తపు వాంతులు కావచ్చు. అయోర్టిక్ వాల్వ్ కుంచించుకుపోతే స్పృహ తప్పవచ్చు.

**పరీక్షలు:**

గుండె పరీక్షల్లో ట్రాన్స్ ఈపోఫీజియల్ కార్డి యోగ్రామ్ ఒక వరంగా చెప్పవచ్చు. ఇప్పుడు ట్రాన్స్ ఈసోఫీజియల్ ఎకో కార్డియోగ్రామ్ అనే పరీక్ష వల్ల గుం డెను మరింత స్పష్టంగా చూడటానికి అవకాశం ఉంది కాబట్టి నిర్దిష్టంగా సమస్య ఒక్కచోటే ఉంటే మొత్తం వాల్వ్‌ను మార్చవచ్చు.

**చికిత్స ఇలా :**

వాల్వ్ సమస్యలను కొంతవరకు మందులతో చికిత్స చేయవచ్చు. మందులతో చికిత్స సాధ్యం కాకపోతే రోగి పరిస్థితిని బట్టి సర్జరీ అవసరం అవుతుంది. మైట్రల్ వాల్వ్ సన్నగా మారిన రోగుల్లో బెలూన్ వాల్విలో ప్లాస్టీ అనే చికిత్స ద్వారా సన్నబడ్డ వాల్వ్ ను తిరిగి తెరవవచ్చు. అయితే మిగతా వాల్వు సన్నగా మారినా, లీక్ అవుతున్న సందర్భాల్లో ఈ వాల్విలోప్లాసీ ప్రక్రియ సాధ్యంకాదు. అలాంటప్పుడు వాల్వ్ రీప్లేస్ మెంట్ అన్నదే పరిష్కారం. వాల్వ్‌ను రీ-ప్లేస్ చేసే క్రమం లో రెండు రకాల వాల్వ్‌లను ఉపయోగించవచ్చు. వాటిలో 1. మెటల్ వాల్వ్ 2. టిష్యూ వాల్వ్ - మెకానికల్ వాల్వ్ (మెటల్‌వాల్వ్)ను ఉపయోగించి నప్పుడు ఒక ఇబ్బంది ఉంది. ఈ చికిత్స చేయించుకున్న రోగులు జీవితాంతం రక్తాన్ని పలుచబరిచే మందు ఎసిట్రోమ్ వాడాల్సి ఉంటుంది. ఇక టిష్యూ వాల్వు అన్నవి ఇతర జంతువుల కండరాలతో చేసినవి. ఈ టిష్యూ వాల్వ్‌ను వాడిన వాళ్లలో రక్తాన్ని పలుచబర్చే మందు ఎసిట్రోమ్ ఇవ్వాల్సిన అవసరం లేదు.

**వాల్వుకు ప్రత్యేక చికిత్స విధానాలు:**

ప్రస్తుతం వాల్వ్ లకు వచ్చే సమస్యలకు సర్జరీ కంటే వాల్వ్‌ను రిపేర్ చేయ డానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. వాల్వ్‌ను రీప్లేస్ చేయడం కంటే ఉన్న వాల్వ్ మెరుగైనది కావడం వల్ల ఇప్పుడు వైద్య నిపుణులు రిపేర్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. పైగా ఉన్న వాల్వ్‌ను రిపేర్ చేసిన సందర్భాల్లో జీవితాంతం వాడాల్సిన ఎసిట్రోమ్ ఇవ్వాల్సిన అవసరం లేదు. కాబట్టే ఇప్పుడు ఉన్న వాల్వ్‌ను ప్రత్యేకంగా మైట్రల్, ట్రైకస్పిడ్ వాల్వు అయితే రిపేర్ చేయడానికి ప్రాధాన్యం ఇస్తున్నారు.

# చిత్రభాను

## మీరెలా ఫిక్స్ చేస్తారు...?

టెలివిజన్ స్టార్ యాంకర్ రష్మీ గౌతమ్, సుధీర్ కలిసి జబర్దస్త్ కార్యక్రమంలో పాల్గొంటారనేది అందరికీ తెలిసిందే. అయితే వారి మధ్య ప్రేమాయణం జరుగుతున్నది. వాళ్లిద్దరూ పెళ్లి చేసుకొంటారు అనే ఊహాగానాలు ఇంటర్నెట్‌లో ఇటీవల ఎక్కువగానే కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాను నటించిన నెక్ట్స్ నువ్వే చిత్రం గురించి రేష్మీ గౌతమ్ ఫేస్‌బుక్ లైవ్‌లో మాట్లాడింది. అయితే కొందరు నెటిజన్లు రేష్మీని తిక్క తిక్క ప్రశ్నలతో విసిగించారు. లైవ్‌లో ఉన్నందున్న చాలా ఓపికగా సమాధానమిచ్చింది. కొన్నిసార్లు నెటిజన్లపై ఆగ్రహం వ్యక్తం చేసింది. రష్మీ ఆ లైవ్ చాట్‌కు సంబంధించిన వివరాలు ఇదిగో.. గీతా ఆర్ట్స్‌లో నటించడం.. నా తదుపరి చిత్రం నెక్ట్స్ నువ్వే. ఈ చిత్రానికి దర్శకుడు ప్రభాకర్. ఇటీవల ఆడియో రిలీజ్ అయింది. ఒకప్పుడు గీతా ఆర్ట్స్ సినిమాలు చూసి వావ్ అనుకొనే దానిని. అలాంటి సంస్థలో పనిచేసే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది. బన్నీవాసు, అల్లు అరవింద్ నిర్మించే సినిమాలో నటించడం నా జీవితంలో గొప్ప విషయం. హిట్, ఫ్లాప్ ఒకరిమీద ఆధారపడి.. రేష్మీ ఫేస్ బుక్ లైవ్‌లో మాట్లాడుతుండగా.. నెక్ట్స్ నువ్వే చిత్రం ఫ్లాప్ కావడం ఖాయం. నేను డిసైడ్ అయ్యాను అని ఓ నెటిజెన్ చేసిన వ్యాఖ్యలపై ఒకింత అసహనం వ్యక్తం చేసింది. సినిమా ఫ్లాప్ లేదా హిట్ అనేది ఏ ఒక్కరిపైనా ఆధారపడి ఉండేది కాదు. కావున మీరు అలా కోరుకుంటే బెస్టాఫ్ లక్ అని రష్మీ వ్యాఖ్యానించింది. నెగిటివ్‌గా థింక్ చేయకూడదు అని సలహా ఇచ్చింది.

మేకప్ లేకుండా ఫేస్‌బుక్ లైవ్‌లోకి వచ్చిన రష్మీని నెటిజన్లు కామెంట్లతో విసిగించారు. మేకప్ లేకుండా కనిపించాలా వద్దా అనేది నా సొంత నిర?యం. నాకు నచ్చిన విధంగా ఉండాలని కోరుకొంటాను. ఒకరి కోసం నేను నా నిర?యాలు మార్చుకొను. సొంత ప్రొఫైల్ పిక్చర్ పెట్టుకోవడం చాతకాని వాళ్లు నా మేకప్ గురించి మాట్లాడుతారా అని రష్మీ మండిపడింది.



## ఇంకా అలవాటు పడలేదు.. నా భర్త అలాంటోడు కాదు..

దక్షిణాది సినీ తార ప్రియమణి ప్రస్తుతం అందమైన జీవితంలోకి ప్రవేశించింది. ఇటీవల ముస్తాఫా రాజ్ అనే వ్యాపారవేత్తను ప్రియమణి పెళ్లి చేసుకొన్న సంగతి తెలిసిందే. తాజాగా తన భర్త ముస్తాఫా గురించి మాట్లాడుతూ.. ఆయనపై ప్రశంసల వర్షం కురిపించింది. తన భర్త గురించి పలు విషయాలను ఆమె వెల్లడించారు. మాది లవ్ ఎట్ ఫస్ట్ సైట్ కాదు. తొలిసారి సెలబ్రిటీ క్రికెట్ లీగ్ సందరరేగా కలుసుకొన్నాం. ఆ తర్వాత తరచుగా కలుసుకోవడం జరిగింది. కొన్ని రోజుల తర్వాత మా మధ్య ఏదో గాఢమైన బంధం ఉంది అనే విషయం అర్థమైంది. పెళ్లి తర్వాత కూడా స్నేహితుల మాదిరిగానే ఉన్నాం. నన్ను చిన్నపిల్లలా చూసుకోవడం నాకు చాలా నచ్చింది.మా పెళ్లికి ముందు మా ఇంట్లో విషాదం చోటుచేసుకొన్నది. మా బంధువు ఒకరు మరణించారు. అందుకే పెళ్లి చాలా నిరాడంబరంగా జరిగింది. అందుకే ఎక్కువ మందిని పిలువలేదు. త్వరలోనే నా సన్నిహితులను పిలిచి డిన్నర్ ఏర్పాటు చేస్తాం. మా మధ్య స్నేహం, చొరవ ఉన్నప్పటికీ వైవాహిక జీవితానికి మేము ఇంకా అలవాటు పడలేదు. పెళ్లి జరిగిన మూడో రోజే షూటింగ్‌కు వెళ్లాల్సి వచ్చింది. ఆ విషయంలో ముస్తాఫా నన్ను బాగా అర్థం చేసుకొన్నాడు. పెళ్లి తర్వాత ఇంట్లో ఉండాలని చెప్పే వ్యక్తి కాదు నా భర్త. డేటింగ్ చేసేటప్పటి నుంచి నిజాయితీగానే ఉన్నాం. జీవితంలో నాకు భర్త, అతని కుటుంబ సభ్యులు చాలా ముఖ్యం. నా భర్త, కుటుంబం గురించి ఎవరేమీ అనుకొన్నా పట్టించుకొను. నా భర్త మద్దతు, సహకారం ఉన్నందున పెళ్లయ్యాక కూడా సినిమాలు చేస్తాను.



## మహేశ్‌కు మరో షాక్..




మురగదాస్ దర్శకత్వంలో వచ్చిన స్పైడర్ తర్వాత ప్రిన్స్ మహేశ్ బాబు పూర్తి స్థాయిలో దృష్టిపెట్టిన చిత్రం భరత్ అను నేను. ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నది. స్పైడర్ తర్వాత కొద్ది రోజులు విరామం తీసుకొని షూటింగ్‌కు హాజరయ్యేందుకు మహేశ్ సిద్ధం అవుతున్నాడు. ఈ నేపథ్యంలో భరత్ అనే నేను చిత్రంలోని ఓ కీలక సన్నివేశానికి సంబంధించిన ఫొటో ఒకటి లీక్ అయింది. ఈ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది.

## 'జై లవ కుశ' వసూళ్ల దూకుడు...



టాక్ ఎలా ఉన్నా, సమీక్షకుల రివ్యూలను పట్టించుకోకుండా జై లవకుశ చిత్రం కలెక్షన్ల పరంగా దూసుకుపోతున్నది. జై పాత్రలో అదుతేమైన నటనను ప్రదర్శించిన ఎన్టీఆర్‌కు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ చిత్రం నాన్ బాహుబలి రికార్డులను తిరగరాస్తున్నది. దసరా పండుగ బరిలో దూకిన ఈ చిత్రం తొలుత డివైడ్ టాక్ సంపాదించుకున్నా ఆ తర్వాత కలెక్షన్ల పరంగా పుంజుకుంటున్నది. జై లవకుశ చిత్రం విజయవంతంగా మూడోవారంలోకి ప్రవేశించింది. ఇప్పటికే సుమారు 130 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించింది. ఎన్టీఆర్ కెరీర్‌లోనే రికార్డు కలెక్షన్లు సాధించిన జనతా గ్యారేజ్ వసూళ్లపై జై లవకుశ ద ృష్టిపెట్టింది. జనతా గ్యారేజ్ చిత్రం 134.8 కోట్లు వసూలు చేసిన సంగతి తెలిసిందే. జై లవకుశ చిత్రం మరో ఘనతను సాధించింది. జీఎస్టీ తర్వాత అత్యధిక వసూళ్లను సాధించిన చిత్రాల్లో జై లవకుశ ఒకటిగా నిలిచింది. జీఎస్టీ బిల్లు తర్వాత సుమారు 80 కోట్లు సాధించి నాన్ బాహుబలి రికార్డులను తుడిచిపెట్టింది. జై లవకుశ చిత్రం సాధించిన రెండు వారాల కలెక్షన్లు ట్రేడ్ అనలిస్టులను నివ్వెరపాటుకు గురిచేస్తున్నాయి. తాజాగా లభ్యమవుతున్న రిపోర్టుల ప్రకారం జై లవకుశ చిత్రం నైజాంలో 16 కోట్లు, సీడెడ్‌లో 12 కోట్లు, ఉత్తరాంధ్రలో 7 కోట్లు, పశ్చిమ గోదావరి 4 కోట్లు, తూర్పు గోదావరిలో 6 కోట్లు, నెల్లూరులో 2.5 కోట్లు వసూలు చేసింది. ఇక మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో జై లవకుశ కలెక్షన్లను పరిశీలిస్తే.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కలిపి చిత్రం గ్రాస్ 87 కోట్లు సాధించింది. కరా?టకలో 10 కోట్లు, అమెరికాలో 5 కోట్లు, ఇతర దేశాలలో 3 కోట్లు సాధించింది.

## సోలో ఫస్ట్ టాక్..

దక్షిణాది యువ సూపర్ స్టార్ దుల్కర్ సల్మాన్ తాజా చిత్రం సోలో. శ్రుతీహాసన్, నేహా శర్మ, సాయి ధన్సిక హీరోయిన్లుగా నటించిన చిత్రం శుక్రవారం (అక్టోబర్ 6న) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సైతాన్ చిత్రంతో దర్శకుడిగా మారిన బిజోయ్ నంబియార్ ఈ చిత్రానికి దర్శకుడు. నీరు, నిప్పు, గాలి, భూమి అనే అంశాల ఆధారంగా అల్లుకొన్న కథ ఇది. ఈ సినిమాకు సంబంధించిన తొలి టాక్ పాజిటివ్‌గా వినిపించడం విశేషం. శివ భగవానుడు స్ఫూర్తిగా తీసుకొని శేఖర్, త్రిలోక్, శివ, రుద్ర అనే నాలుగు షేడ్స్‌లో నంబియార్ అలుకున్న కథ సోలో. నాలుగు కథలను చక్కటి స్క్రీన్‌ప్లేతో సోలోకు తుది రూపం అందించాడు దర్శకుడు. ఫస్ట్ ఎపిసోడ్‌లో శేఖర్ ( దుల్కర్ సల్మాన్) ఈ చిత్రంలో కాలేజీలో ఓ దాదా. రాధిక (సాయి ధన్సిక) అనే అమ్మాయి ప్రేమలో పడుతాడు. ఆ తర్వార రాధిక అంధురాలు అని తెలుస్తుంది. వారి మధ్య జరిగిన ప్రేమ వ్యవహారంతో తొలి ఎపిసోడ్ సాగుతుందట. ఈ కథ ప్రక ృతిలోని నీటికి సంబంధించింది. ఈ కథలో త్రిలోక్ కథను దర్శకుడు నంబియార్ నడిపించారు. త్రిలోక్ కథను శివుడి ప్రతిరూపంగా మలిచాడు. ఈ ఏపిసోడ్ చాలా వేగంగా, వినోదాత్మకంగా సాగుతుంది. త్రిలోక్ కథ హ ృదయానికి హత్తుకునేలా ఉంటుంది. ఈ కథ ప్రక ృతిలోని గాలికి స్ఫూర్తి. మూడో ఎపిసోడ్‌లో రుద్ర పాత్ర. ఈ చిత్రంలో చాలా బలహీనమైన ఎపిసోడ్ అని ప్రేక్షకులు, విమర్శకులు సోషల్ మీడియాలో వెల్లడిస్తున్నారు. రుద్ర సైనికుడి కథ. ఇటీవల వచ్చిన మణిరత్నం చిత్రంలోని కార్తీ పాత్రను పోలి ఉంటుంది. రుద్రకు ప్రియురాలిగా నేహా శర్మ నటించారు. ఈ పాత్ర భూమికి ప్రతిరూపం.



# ఎప్పటికీ సచిన్ తెండుల్కర్ ఒక్కడే..



దిల్లీ: మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెండుల్కలర్‌తో టీమిండియా సారథి కోహ్లీకి పోలిక ఏంటి అని ఆసీస్ మాజీ సారథి మైకెల్ కాస్ప్రోవిజ్ ప్రశ్నించాడు. ఎప్పటికీ సచిన్ తెండుల్కర్ ఒక్కడే అని.. అతని స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని ఆయన అన్నాడు.

సచిన్ భారత్‌కు ఎన్నో విజయాలు అందించాడు. కీలక సమయాల్లో జట్టును ఆదుకున్నాడు. అలాంటి సచిన్‌తో కోహ్లీని పోల్చడం సరికాదని మైకెల్ తెలిపారు.

భారత్-ఆసీస్ మధ్య శనివారం టీ20 సిరీస్ ప్రారంభంకానుంది. ఈ నేపథ్యంలో మైకెల్ మీడియాతో మాట్లాడుతూ.. రెండు దశాబ్దాల క్రితం షార్జాలో ఆసీస్-భారత్ మధ్య మ్యాచ్‌లో ఏమైందో అందరూ మరిచిపోయారా. బలమైన ఆసీస్ జట్టుపై భారత్ విజయం సాధించింది. ఇందుకు కారణం సచిన్. తొలుత బ్యాటింగ్ చేసిన మేము ఆ మ్యాచులో 272 పరుగులు చేశాం. అంత స్కోరు అంటే భారత్‌కు సవాలే. బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ తడబడింది. గంగూలీ వికెట్ కూడా కోల్పోవడంతో మ్యాచ్ ఇక మా సొంతమే అనుకున్నాం. కానీ సచిన్ మాకు విజయాన్ని దూరం చేశారు. కీలక సమయంలో భారాన్ని తన భుజాలపై వేసుకుని 134 పరుగులతో విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఇప్పుడు చెప్పండి ఆ సమయంలో సచిన్ స్థానంలో కోహ్లీ ఉంటే అలా ఆడగలిగేవాడో లేదో?. ఎప్పటికీ సచిన్ తెండుల్కర్ ఒక్కడే. అతడి స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరు.

కోహ్లీ సారథిగా జట్టును ముందుండి నడిపిస్తున్నాడనడంలో ఎలాంటి సందేహం లేదు అని మైకెల్ వివరించాడు.

# అంతర్జాతీయ జానపద నృత్యోత్సవానికి ఎస్ఎఫ్ఎస్ స్కూల్ విద్యార్థులు



విశాఖపట్నం: ఈ నెల 13వ తేదీ నుంచి మూడు రోజుల పాటు న్యూఢిల్లీలో సృష్టి మల్టీ కల్చరల్ సెంటర్ (గురుగాం) నిర్వహిస్తునన 3వ ఇంటర్నేషనల్ ఎథినిక్ ఫోక్ ఫెస్టివల్-2017కు ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయినట్లు ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ ఇన్నారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విశాఖపట్నం స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ సారథ్యంలో ఆరుగురు నృత్య కళాకారులతో హాజరవుతున్న ఈ బృందంలో ఎస్ఎఫ్ఎస్ స్కూల్ సీతమ్మధారకు చెందిన పలకా రూపా తనిష్క, ఆర్‌హెచ్ టీనా, జి. డింపుల్, వి. నయినతలు చోటుచేసుకున్నారు. వీరు జర్నలిస్ట్, కొరియోగ్రాఫర్ ఆర్ నాగరాజ్ పట్నాయక్ నృత్య రీతులను సమకూర్చిన ఆంధ్రా సాంప్రదాయ నృత్యంతోపాటు ఒడిస్సా గిరిజన సాంప్రదాయ నంబల్‌పురి జానపద నృత్యంను ప్రదర్శిస్తారు. పోలాండ్, మెక్సికో, ఫ్రెంచ్ పోలినేషియా, ఇరాన్, ఇండోనేషియా, ఎకువాడల్, మొరాక్కో, ఫిలిప్పిన్స్, తునిషియా వంటి దేశాల నుంచి సుమారు 400 జానపద నృత్య కళాకారులు ఈ ఫెస్టివల్‌కు హాజరవుతున్నారు. భారతదేశం నుంచి విశాఖపట్నం (ఆంధ్రప్రదేశ్), ఒడిశ్శా, పంజాబ్, గుజరాత్, హర్యానాల నుంచి జానపద కళాబృందాలు హాజరవుతున్నాయి. న్యూఢిల్లీలోని సిరిఫోర్ట్ ఆడిటోరియం, ఎన్‌సియుఐ ఆడిటోరియంలో ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకు అంతర్జాతీయ కళాబృందాలు వారి సాంప్రదాయ ప్రదర్శనలిస్తాయి. ఈ సందర్భంగా నెల 12, 13 తేదీల్లో ఇండియన్ ఫోక్ డాన్స్ కాన్సెప్ట్‌ను కూడా నిర్వహిస్తున్నారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన బృందాలకు 25 వేల నగదు బహుమతితో పాటు 3వ ఇంటర్నేషనల్ ఎథినిక్ ఫోక్ ఫెస్టివల్‌లో ప్రదర్శనా అవకాశాన్ని కల్పిస్తారు. అలాగే అంతర్జాతీయ జానపద కళాకారులతో లెట్స్ డాన్స్ ఫర్ వరల్డ్‌పీస్ నినాదంతో రోడ్‌షో కూడా జరుగుతుంది. ప్రపంచ దేశాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే ఈ నృత్యోత్సవానికి తెలుగు మహిళ వాగ్దేవి కరుమూరి డైరెక్టర్‌గా వ్యవహరిస్తారని స్కూల్ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ ఇన్నారెడ్డి పేర్కొన్నారు.

# శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లు విడుదల

తిరుమల : తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లను తితిదే విడుదల చేసింది. 2018 జనవరి నెలకు సంబంధించిన 50,879 ఆర్జిత సేవా టికెట్లను తితిదే వెబ్‌సైట్‌లో ఉంచారు. 6,744 సేవా టికెట్లను ఆన్‌లైన్ డిప్ విధానానికి కేటాయించారు.

ఇందులో సుప్రభాతం 4104, తోమాల 50, అర్చన 50, అష్టాదళ పాదపద్మారాధన సేవకు 240, నిజపాద దర్శనానికి 2300 సేవా టికెట్లు కేటాయించారు. సాధారణ పద్ధతిలో కల్యాణోత్సవానికి 10,125, వూంజల్‌సేవకు 2,700, వసంతోత్సవానికి 11,180, సహస్ర దీపాలంకరణ సేవకు 12,825, విశేషపూజ 1500 టికెట్లు అందుబాటులో ఉంచారు. డిప్ పద్ధతిలో ఉన్న టికెట్ల నమోదుకు వారం రోజులపాటు అవకాశం కల్పించారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు



పెదకూరపాడు: ఆటలు యువతలో క్రీడాస్ఫూర్తిని నింపుతాయని తెదేపా జిల్లా రైతు కార్యదర్శి భాష్యం ఆంజనేయులు అన్నారు. గుంటూరు జిల్లా పెదకూరపాడులోని స్థానిక జీఆర్‌సీఆర్కే శ్రీచైతన్య పాఠశాల క్రీడామైదానంలో నిర్వహిస్తున్న జాతిపిత మహాత్మాగాంధీ స్మారక రాష్ట్రస్థాయి ఓపెన్ కేటగిరి కబడ్డీ పోటీలు ముగిశాయి. ఈనెల 02 నుంచి గ్రామంలో పోటీలు ప్రారంభించారు. ఫ్లడ్‌లైట్ల కాంతుల నడుమ అర్ధరాత్రి వరకు కొనసాగిన పోటీల్లో గుంటూరు, హైదరాబాద్ ఆర్మీ-ఏ జట్లుకు సమాన పాయింట్లు రావడంతో రిఫరీలు ఇద్దరిని విజేతలుగా ప్రకటించారు. హైదరాబాద్ ఆర్మీ-బి జట్టు తృతీయ స్థానం, విజయవాడ జట్టు నాలుగో స్థానం, క్రిష్ణా జిల్లా దొండపాడు జట్టు ఐదో స్థానం, ప్రకాశం జిల్లా చినగంజాం జట్టు ఆరో స్థానంలో నిలిచాయి. గ్రామస్థుల సహకారంతో విజేతలకు వరుసగా మొదటి బహుమతిగా జ్ఞాపిక, రూ.30 వేల నగదును విడివిడిగా రెండు జట్లకు అందజేశారు. తృతీయ బహుమతిగా రూ.18 వేలు, 4వ బహుమతిగా రూ.12 వేలు, 5వ బహుమతిగా రూ.8 వేలు, 6వ బహుమతిగా రూ.5 వేల నగదుతోపాటు జ్ఞాపికలను అందజేశారు.

# అప్పుడు దాని విలువ తెలియలేదు: నెహ్రా



న్యూఢిల్లీ:ఆస్ట్రేలియాతో జరిగే మూడు ట్వంటీ 20 సిరీస్ లో భారత వెటరన్ పేసర్ ఆశిష్ నెహ్రాకు జట్టులో చోటు దక్కిన సంగతి తెలిసిందే. యువరాజ్ సింగ్, సురేశ్ రైనాలకు అవకాశం ఇవ్వని సెలక్టర్లు.. ఆశిష్ నెహ్రాపై మాత్రం నమ్మకం ఉంచి అతన్ని ఎంపిక చేశారు. గత ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టులో నెహ్రా చివరిసారి కనిపించాడు. కాగా, చాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేసిన భారత జట్టులో ఆశిష్ నెహ్రాకు తొలుత చోటు కల్పించినా, మోకాలి గాయం కారణంగా దూరం కావాల్సి వచ్చింది. ప్రస్తుతం నెహ్రా పూర్తి ఫిట్ నెస్ ను నిరూపించుకోవడంతో అతని జట్టులోకి రావడానికి మార్గం సుగుమం అయ్యింది.

# అర్జున్ టెండూల్కర్ అండర్-19కు ఎంపిక

## బ్యాటింగ్, బౌలింగ్‌లోనూ సుశిక్షితుడే



ముంబై: మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ ముంబయి అండర్ 19 జట్టులో ఆడేందుకు రంగం సిద్ధమైంది. తాజాగా ముంబై ఆడే తొలి రెండు మ్యాచ్‌లకు గాను జట్టును రాజేశ్ పవార్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ప్రకటించింది. అందులో అర్జున్ టెండూల్కర్ పేరును ఖరారు చేస్తూ సెలక్టర్లు నిర్ణయం తీసుకున్నారు. ముంబై అండర్-19 జట్టుకు అగ్ని చోప్రాను కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.

ఇదిలా ఉంచితే, అర్జున్ టెండూల్కర్ జట్టులో చోటివ్వడంపై రాజేశ్ పవార్ స్పందించారు. గత కొంతకాలంగా అర్జున్ మెరుగైన ప్రదర్శన చేస్తున్నాడు. ముంబైలో జరిగిన రెండు ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లో అర్జున్ ఆకట్టుకున్నాడు. అటు బ్యాటింగ్ లోనూ ఇటు బౌలింగ్ లోనూ అర్జున్ సత్తాచాటాడు. అతన్ని బౌలింగ్ ఆల్ రౌండర్ గా పరిగణించే అండర్ 19 జట్టులో ఎంపిక చేశాం'అని రాజేశ్ పవార్ తెలిపారు. 2015-16 సీజన్ లో ముంబై అండర్ 16 జట్టుకు అర్జున్ ప్రాతినిథ్యం వహించాడు. మరొకవైపు గతేడాది 'బి' డివిజన్ క్రికెట్ టోర్నీల్లో కూడా అర్జున్ పాల్గొన్నాడు.

ఈ ఏడాది ఆరంభంలో ఇంగ్లండ్ కు వెళ్లిన అర్జున్ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో శిక్షణ పొందాడు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం

అనంతపురం: వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, దీనిపై కేంద్ర ప్రభుత్వానికి త్వరలోనే సిఫార్సు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర పౌరసంబంధాలు, గ్రామీణ గృహ నిర్మాణశాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు తెలిపారు. మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అనంతపురంలోని జడ్పీ సమావేశ మందిరంలో జడ్పీ ఛైర్మన్ పూల నాగరాజు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. మొదట మంత్రి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే ఇటీవల హత్యకు గురైన బీసీ ఫెడరేషన్ డైరెక్టర్ బాదన్న మృతికి సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరిపూర్ణతకు నిదర్శనం రామచంద్రుడని తెలిపారు. ఎన్ని కష్టనష్టాలు వచ్చినా ఇచ్చిన మాటకు కట్టుబడి సుపరిపాలన అందించిన దివ్యపురుషుడు రాముడని కొనియా డారు. రామాయణాన్ని రచించి మహర్షి వాల్మీకి అందరికీ పూజ్యనీయులయ్యారన్నారు. రామాయణ పఠనం ద్వారా మనలో నూతన శక్తి వస్తుందన్నారు. పది మందిని మంచి మార్గంలో నడిపించేలా మహర్షి వాల్మీకి రచనలు, బోధనలు ఉన్నాయన్నారు. ఎమ్మెల్సీలు శమంతకమణి, జడ్పీ ఛైర్మన్ నాగరాజు మాట్లాడారు. వాల్మీకి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు వాల్మీకులంతా రుణపడి ఉండాలన్నారు. ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయటం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వం వాల్మీకుల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అనంతరం 65 వాల్మీకి సంఘాలకు రుణాలకు సంబంధించి రూ.20.36 కోట్ల మెగా చెక్కును బీసీ కార్పొరేషన్ ఈడీ నాగమునికి మంత్రి అందజేశారు. అలాగే వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి చైతన్య సమితి రాష్ట్రఅధ్యక్షులు గంగాధర్ ఏర్పాటు చేసిన ప్రత్యేక కేక్‌ను మంత్రి, ఎమ్మెల్సీ, జడ్పీ ఛైర్మన్ కట్ చేశారు.



## అధునాతన సోయగాల వస్త్ర నిలయం

# లక్కీ షాపింగ్‌మాల్

- వస్త్రాలపై భారీ డిస్కౌంట్లు
- వినియోగదారుల ఆశీర్వచనమే లక్కీ పెట్టుబడి
- గాజువాకలో లక్కీ నూతన బ్రాంచి ప్రారంభం
- లక్కీ అధినేతలు రత్తయ్య, స్వామి

గాజువాక: కొత్తగాజువాక కూడలిలో శుక్రవారం వైభవంగా లక్కీషాపింగ్ మాల్ ప్రారంభమైంది. నిన్ను కోరే చిత్రం కథనాయికి నివేద థామస్‌తోపాటు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంటు సభ్యులు కంభంపాటి హరిబాబు షాపింగ్ మాల్‌ను ప్రారంభించారు. ముందుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంటు సభ్యులు కంభంపాటి హరిబాబు, తూర్పు నియోజక ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, మాజీ మంత్రి బండారు సత్యన్నారాయణ తనయుడు బండారు అప్పలనాయుడులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు గంటా, సినీనటి నివేద థామస్ మాట్లాడారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ గాజువాకలో నగరానికి దీటుగా వాణిజ్యసముదాయాలు ప్రారంభమవుతున్నాయని, అన్ని రంగాలలో విశాఖతో గాజువాక పోటీపడుతుండడం శుభసూచకమని అన్నారు. నివేద థామస్ మాట్లాడుతూ లక్కీ షాపింగ్‌మాల్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, లక్కీషాపింగ్‌మాల్ సరసమైన ధరలకు నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నదని, వినియోగదారులు లక్కీషాపింగ్‌మాల్‌లో కొనుగోళ్ళు చేయాలని, మంచి ఆదరణ చూపాలని కోరారు. షాపింగ్ అధినేతలు రత్తయ్య, స్వామి మాట్లాడుతూ ఇదే గాజువాకలో 25సం.క్రితం చిన్న షాపుతో మొదలైన వస్త్రవ్యాపారం నేడు లక్కీ షాపింగ్‌మాల్ రూపంలో మళ్ళీ గాజువాకలో ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. దీనికి ప్రధాన కారణం వినయోగదారుల ఆదరణ, ముఖ్యంగా గాజువాక ప్రజల దీవెనల వలన సాధ్యం అయ్యిందని తెలిపారు. గాజువాక షాపింగ్ మాల్‌తో కలిపి విశాఖలో మొత్తం నాలుగు షాపులలో వస్త్ర వ్యాపారాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తున్నామని తెలిపారు.

ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న ఖమ్మం, నిజమాబాద్, ఆదిలాబాద్, వరంగల్, చీరాల తదితర ప్రాంతాలలో భారీ షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాపింగ్‌మాల్ యాజమాన్యం, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.










VIJAYABHANU - Vijayawada
Editor : Bete Sai Trilok, Printed and Published by Bete Chandra Sekhar on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published from D.No:58-3-15/1A, Atchamma Street, Patamata, Vijayawada-520 010, A.P. and Printed at **VIJAYABHANU PRESS,** D.No.9-3-17, Pithapuram Colony, Visakhapatnam -530 003, RNI No.APTEL/2008/24468, ☆ e-mail: vijayabhanudaily@gmail.com